# మున్సిపాలిటీల అభివృద్ధికి సిఎం కెసిఆర్ కృషి : మంత్రి మల్లారెడ్డి



**కీసర అక్టోబర్10,ప్రభాతవార్త :**
మున్సిపాలిటీల అభివృద్ధికి సిఎం కెసిఆర్ ఎంతో కృషి చేస్తున్నారని టిఆర్ఎస్ ప్రభుత్వంతోనే అనేక సంక్షేమ పథకాలు అమలు అవుతున్నాయని మంత్రి మల్లారెడ్డి పేర్కొన్నారు.సోమవారం దమ్మాయిగూడ మున్సిపాలిటీ పరిధిలోని చైర్‌పర్సన్ వసుపతి ప్రణీత శ్రీకాంత్ గౌడ్ ఆహ్వానం మేరకు మంత్రి చామకూర మల్లారెడ్డి పర్యటించారు.వారి సహాయ సహకారాలతో దమ్మాయి చెరువు కట్ట నుండి నాసిన్ చెరువు కట్ట వరకు 13,14,15,8 వ వార్డు సీవరేజ్ పైప్‌లైన్ పనులు ఏడు కోట్ల పది లక్షల వ్యయంతో కొనసాగుతున్న పనులను ఆయన పరిశీలించారు.అదే విధంగా భవాని నగర్‌లో నాలా చుట్టు తిరుగుతూ నాలా అభివృద్ధి పనులకు సంబంధించిన అంచానా వ్యయంని సిద్ధం చేయాలని మంత్రి నాలాను శుభ్రపర్చవలిసిందిగా అధికారులకు,మున్సిపల్ కమిషనర్‌ను ఆదేశించారు.ఈ సందర్భంగా మంత్రి మాల్లారెడ్డి మాట్లాడుతూ.....సిఎం కెసిఆర్ మున్సిపాలిటీల అభివృద్ధి అధికంగా నిధులు కేటాయించి అభివృద్ధి చేస్తున్నారని దేశంలో ఎక్కడ లేని విధంగా తెలంగాణలో అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నారని ఆయన పేర్కొన్నారు. ఈకార్యక్రమంలో వైస్ చైర్మన్ నరేందర్ రెడ్డి, హెచ్ఎండిఏ ఎఈ వెంకన్న,ఇరిగేషన్ డిఈ సురేష్ వార్డు ఇంచార్జ్ ఓర్సు రాములు ,స్థానిక కౌన్సిలర్ సరితా భవాని ,కమిషనర్ స్వామి,డిఈ సుమతి,కౌన్సిలర్లు రమేష్ గౌడ్,నర్సింహా రెడ్డి,శ్రీహరి గౌడ్,పార్టీ అధ్యక్షుడు తిరుపతి రెడ్డి,వర్కింగ్ ప్రెసిడెంట్ కిరణ్,నాయకులు యాదగిరి గౌడ్,కార్తీక్ గౌడ్,నరహరి రెడ్డి,ఖాజా మియా,సాయినాథ్ గౌడ్,శ్రీకాంత్ గౌడ్,వినోద్ రెడ్డి,పార్టీ మహిళా వైస్ ప్రెసిడెంట్ లక్ష్మి ప్రసన్న,వార్డు ప్రెసిడెంట్,కార్యకర్తలు,కాలనీ వాసులు,మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## కెటిఆర్‌ను కలిసి శుభాకాంక్షలు తెలిపిన ఎంపిపి

**శంకర్‌పల్లి, అక్టోబర్ 10, ప్రభాతవార్త :**
రాష్ట్ర మున్సిపల్ శాఖ మంత్రి కల్వకుంట్ల తారకరామారావుని సోమవారం నగరంలోని ప్రగతిభవన్‌లో శంకర్‌పల్లి మండల ఎంపీపీ ధర్మన్నగారి గోవర్ధన్‌రెడ్డి మార్యదపూర్వకంగా కలిసి మొక్కను అందజేసి విజయదశమి శుభాకాంక్షలు తెలియజేశారు. పార్టీ పటిష్టత కోసం ప్రతి కార్యకర్త కృషి చేయాలని, అభివృద్ధే లక్ష్యంగా పనిచేయాలని మంత్రి సూచించారు.



కేటీఆర్‌ను కలిసిన ఎంపీపీ ధర్మన్నగారి గోవర్ధన్‌రెడ్డి

రంగారెడ్డి | వికారాబాద్ | మేడ్చల్
వార్త

# సిఎం ఎస్‌టి ఎంటర్ ప్రెన్యూర్‌షిప్,ఇన్నోవేషన్ పథకానికి ఆన్‌లైన్‌లో దరఖాస్తుల స్వీకరణ

**-జిల్లా గిరిజన అభివృద్ధి అధికారి వినోద్‌కుమార్**

**మేడ్చల్ జిల్లా ప్రతినిధి అక్టోబరు 10, ప్రభాతవార్త**
ట్రైకాన్, గిరిజన సంక్షేమ శాఖ తెలంగాణ ప్రభుత్వం సిఎం ఎస్‌టి ఎంటర్ ప్రెన్యూర్‌షిప్, ఇన్నోవేషన్ పథకం కింద ఇండియన్ స్కూల్ ఆఫ్ బిజినెస్ (ఐఎస్‌బి) హైదరాబాద్ 2022-2023ఆర్థిక సంవత్సరంలో సామర్థ్యాల పెంపుదల, శిక్షణ, పరిశ్రమల వ్యాపారాల ఏర్పాటుకు ట్రైకార్ ద్వారా ఆర్థిక సహాయం అందించుట కొరకు ఆసక్తి,అర్హత కలిగిన గిరిజన ఔత్సాహిక పారిశ్రామిక వేత్తల నుంచి ఆన్‌లైన్ ద్వారా ధరఖాస్తులు కోరుతున్నట్లు మేడ్చల్ జిల్లా గిరిజన అభివృద్ధి అధికారి జి.వినోద్‌కుమార్ పేర్కొన్నారు. ఈ నెల 31వ తేదీ సాయంత్రం 5గంటలలోపు ధరఖాస్తులు సమర్పించాల్సి ఉంటుందని వివరాలకు 8125311341కు సంబంధిత అధికారులను సంప్రదించవచ్చని అన్నారు.

# రైతులకు గిట్టుబాటు ధర కల్పించడమే ప్రభుత్వ లక్ష్యం

**-తెలంగాణలో రైతుల పాలన కొనసాగుతుంది**
**-కేంద్ర ప్రభుత్వం రైతుల నడ్డి విరుస్తుంది**
**-చేవెళ్ల మార్కెట్ కమిటీ చైర్మన్‌గా మిట్టవెంకటరెడ్డి**
**-రాష్ట్ర విద్యాశాఖ మంత్రి సబితా ఇంద్రారెడ్డి వెల్లడి**

**చేవెళ్ల, అక్టోంబరు 10, ప్రభాతవార్త**
రైతులకు గిట్టుబాటు ధర కల్పించడమే ప్రభుత్వ లక్ష్యంగా పనిచేస్తుందని రాష్ట్ర విద్యాశాఖ మంత్రి సబితా ఇంద్రారెడ్డి అన్నారు. సోమవారం చేవెళ్ల మండల కేంద్రంలోని కెజిఆర్ గార్డెన్‌లో ఎమ్మెల్యే కాలే యాదయ్య అద్వర్యంలో చేవెళ్ల మార్కెట్ కమిటి నూతన పాలకవర్గం ప్రమాణ స్వీకారోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా రాష్ట్ర విద్యాశాఖ మంత్రి సబితా ఇంద్రారెడ్డి పాల్గొన్నారు. నూతన మార్కెట్ కమిటి చైర్మన్‌గా మిట్ట వెంకటరంగారెడ్డి,వైస్ చైర్మన్‌గా బేగరి నర్సింలు, డైరెక్టర్‌లు ప్రమాణస్వీకారం చేశారు. ఈ సందర్భంగా రాష్ట్ర విద్యాశాఖ మంత్రి సబితా ఇంద్రారెడ్డి మాట్లాడుతూ తెలంగాణలో రైతుల పాలలనే కోనసాగుతుందన్నారు. గతంలో చేవెళ్ల నియోజకవర్గంలో మూడు మార్కెట్ కమిటిలు ఉండేవని తెలంగాణ వచ్చాక ప్రతి మండలానికి ఒక మార్కెట్ కమిటిని ఏర్పాటు చేశామన్నారు. మార్కెట్ కమిటిలను కేంద్ర ప్రభుత్వం ఎత్తివేయాలని ప్రయత్నాలు ముమ్మరం చేసిందని, కేంద్ర ప్రభుత్వ ప్రయత్నాలను సిఎం కెసిఆర్ వ్యతిరెకించారన్నారు. రాష్ట్రంలో రైతులను ఉచిత విద్యుత్‌కు తూట్లు పోడుస్తూ కేంద్రం ప్రభుత్వం వ్యవసాయ బోరు మోటర్‌లకు మీటర్‌లు, పెండతామంటే రాష్ట్ర ప్రభుత్వం ఒప్పుకోలేదన్నారు. ఎనిమిదేళ్ళుగా తెలంగాణలో అనేక పథకాలు అమలౌతున్నాయన్నారు. దేశ ప్రజల గొంతుకగా టిఆర్ఎస్‌ను బిఆర్ఎస్‌గా కెసిఆర్ మార్చారన్నారు. తెలంగాణలోని అభివృద్దిని దేశానికి పరిచయం చేయనున్నారు. కలాలు, మతాల మధ్య చిచ్చుకు బిజెపి ప్రయత్నాలు చేస్తుందన్నారు. రాష్ట్రంలో మూఢ నమ్మకాలకి వ్యతిరేకంగా ప్రభుత్వం పెద్ద ఎత్తున ప్రచారం కల్పిస్తూ అవగాహన సదస్సులు నిర్వహిస్తుంటే క్షుద్ర పూజలు అంటూ బిజెపి నేత బండి సంజయ్ మతి భ్రమించి మాట్లాడుతున్నారన్నారు.సిఎం కెసిఆర్‌ను ప్రజలు గుండెల్లో పెట్టుకుంటున్నారన్నారు. మునుగోడు ఎన్నికల్లో బిఆర్ఎస్ విజయం సాధించడం ఖాయమన్నారు. కేంద్ర ప్రభుత్వంకు దమ్ముంటే తెలంగాణలో అమలౌతున్న పథకాలను దేశ వ్యాప్తంగా అమలు చేయాలన్నారు. అసరా పెన్షన్లు, కళ్యాణ లక్ష్మీ, షాది ముభారక్ లక్ష రూపాయలను, రైతులకు ఉచిత విద్యుత్, రైతు బీమా పథకాలను అమలు చేస్తున్నామన్నారు.తెలంగాణలో గతంలో మొత్తం సాగు విస్తీర్ణం ఒక కోటి 34 లక్షలు ఎకరాలు ఉంటే ప్రస్తుతం 2 కోట్ల 15 లక్షలకు చేరిందన్నారు. 2014 నాటికి తెలంగాణలో 20 లక్షల ఏకరాలకే సాగు నీరు అందితే, ప్రస్తుతం పెండింగ్ ప్రాజెక్టులు పూర్తి చేయడం, మిషన్ కాకతీయతో చెరువులలో పూడికతీత పనులు, కాళేశ్వరం తదితర ప్రాజెక్టుల నిర్మాణంతో 2021 నాటికి 1 కోటి ఎకరాలకుపైగా సాగునీరు సౌకర్యం కల్పించిన ఘనత సిఎం కెసిఆర్‌కు దక్కిందన్నారు. 75 ఏళ్ల స్వాతంత్ర్య భారత దేశ చరిత్రలో 57 వేల 8880 కోట్ల రూపాయలు పంట పెట్టుబడిగా అందించిన రైతు బంధు పథకం విశ్వ వేదికల మీద ప్రశంసలు అందుకొని ఐక్యరాజ్యసమితి సైతం అత్యుత్తమ పథకంగా అభినందించిందన్నారు. రైతు బందు పథకం నిధులు నెరుగా రైతలు అకౌంట్‌లోకి రావడం జరుగుతుందన్నారు. రైతుల సంక్షేమం, భరోసా కల్పించాలని సిఎం కెసిఆర్ గుంట భూమి గల రైతులు చనిపోతే ఏలాంటి ధరఖాస్తులు లేకుండా పది రోజుల్లో 5 లక్షల రైతుబీమాను అందిస్తుందన్నారు. రైతుబీమా కింద 88 వేల రైతుల కుటుంబాలకు 5 వేల కోట్ల రూపాయలను అందించడం జరుగుతుందన్నారు. రైతులు పండించిన పంటకు మంచి మార్కెట్ లభించినప్పడే రైతు లాభాల బాట పడుతారన్నారు. గోదాంలు, కోల్డ్ స్టోరేజీలు, ఫుడ ప్రాసెసింగ్ యూనిట్లు నెలకోల్పడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో డిసిఎంఎస్ చైర్మన్ క్రిష్ణారెడ్డి, చేవెళ్ళ మండల పరిషత్ అద్యక్షురాలు మల్గారి విజయలక్ష్మి జడ్‌పిటిసి మర్పల్లి మాలతీ, వైస్ ఎంపిపి శివప్రసాద్, మండల పార్టీ అద్యక్షుడు పెద్దోళ్ల ప్రబాకర్,రైతు బందు అద్యక్షుడు రాంరెడ్డి, నాయకులు రమణారెడ్డి,మర్పల్లి క్రిష్ణారెడ్డి, గిరిధర్‌రెడ్డి,మహిళ నాయకురాలు లత వెంకట్‌రెడ్డి తదితరులు పాల్గోన్నారు.



నూతన చేవెళ్ల మార్కెట్ కమిటి పాలక వర్గం ప్రమాణస్వీకారం చేసిన దృశ్యం



చేవెళ్లలో ఎద్దుల బండిపై ర్యాలీగా వస్తున్న దృశ్యం

# స్వార్థ రాజకీయ నాయకులకు తగిన బుద్ది చెప్పాలి

**- కాంగ్రెస్ పార్టీ షాద్‌నగర్ నియోజకవర్గ ఇంఛార్జీ వీర్లపల్లి శంకర్**
**- మొగిలిగిద్దలో ముఖ్య కార్యకర్తల సమావేశం**

**షాద్‌నగర్, అక్టోంబర్ 10, (ప్రభాతవార్త) :**
కొందరు రాజకీయ నాయకులు తమ స్వార్థం కోసం కార్యకర్తలను గాలికి వదిలి వెళ్లారని, అలాంటి రాజకీయ నాయకులకు రాబోయే రోజుల్లో తగిన బుద్ధి చెప్పాల్సిన అవసరం ఉందని కాంగ్రెస్ పార్టీ షాద్‌నగర్ నియోజకవర్గ ఇంఛార్జ్ వీర్లపల్లి శంకర్ అన్నారు. సోమవారం మొగిలిగిద్ద గ్రామంలో కాంగ్రెస్ పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈకార్యక్రమానికి ముఖ్యఅతిథిగా షాద్‌నగర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ వీర్లపల్లి శంకర్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన కార్యకర్తలను ఉద్దేశించి మాట్లాడుతూ... కాంగ్రెస్ కార్యకర్తలు ఐక్యమత్యంతో నిలబడి కన్నెర్ర జేస్తే బీజేపీ, బీఆర్ఎస్ పార్టీలు రాజకీయంగా మిగలవని ఆయన అన్నారు. కొందరు రాజకీయ నాయకులు తమ స్వార్థం కోసం తల్లిలాంటి కాంగ్రెస్ పార్టీని వదిలి, కార్యకర్తలను వదిలిపెట్టి వెళ్లారని, అలాంటి వారికి రాబోయే రోజుల్లో కాంగ్రెస్ పార్టీ తగిన బుద్ధి చెపుబుతుందని ఆయన మండి పడ్డారు. ఇతర పార్టీలకు చెందిన కొందరు నాయకులు స్వార్థ రాజకీయాలకు పాల్పడుతూ పార్టీలో కార్యకర్తల ఐక్యమత్యాన్ని చెడగొట్టి లాభపడాలనే ధోరణితో వ్యవహరిస్తున్నారని, అలాంటి వారికి కార్యకర్తలు దూరంగా ఉండాలని ఆయన పిలుపునిచ్చారు. అదేవిధంగా షాద్‌నగర్ మీదుగా సాగే రాహుల్‌గాంధీ పాదయాత్రను విజయవంతం చేయాలని ఆయన కార్యకర్తలకు సూచించారు. ఈ కార్యక్రమంలో పీసీసీ మెంబర్ బాబర్‌ఖాన్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు బాల్‌రాజ్‌గౌడ్, కొందుర్గు మండల పార్టీ అధ్యక్షుడు కృష్ణారెడ్డి, కిసాన్ కాంగ్రెస్ రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు చల్లా శ్రీకాంత్‌రెడ్డి, చౌదరిగూడ మండల పార్టీ అధ్యక్షుడు రాజు, నందిగామ ఎంపీటీసీలు కుమారస్వామిగౌడ్, ఎలికట్ట ఎంపీటీసీ శ్రీశైలం, కొమ్ము కృష్ణ, బీసీ సెల్ ప్రెసిడెంట్ జాకారం శేఖర్, డైరెక్టర్ అంజిబాబుయాదవ్, ఎల్లంపల్లి సర్పంచి కిష్టయ్య, సత్యంరెడ్డి, చౌదరిగూడెం ఎంపీపీ తనయుడు ఆంజనేయులు, కందివనం సింగిల్ విండో డైరెక్టర్ నర్సింలుగౌడ్, గుట్ట రాజు, మొగిలిగిద్ద గ్రామ కమిటీ అధ్యక్షుడు అంబటి రాజు, వార్డు మెంబర్ తబ్రీజ్, మాలిక్, రఘు, లతీఫ్, బ్యాగరి వెంకటేష్, హాజీపల్లి ఉప సర్పంచి సుదర్శన్, లింగారెడ్డిగూడ ఆశోక్, నవీన్, శివ, బుగ్గ శ్రావణ్, రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.



కార్యకర్తల సమావేశంలో మాట్లాడుతున్న వీర్లపల్లి శంకర్.

# త్వరలో రోడ్డు విస్తరణ పనులు చేపడుతాం



ఆమనగల్లులో పర్యటించిన ఆర్అండ్‌బి అధికారులు

**ఆమనగల్లు, అక్టోబర్10, ప్రభాతవార్త:**
ఆమనగల్లు పట్టణం సందబావి నుండి తలకొండపల్లి మండల కేంద్రం ప్రధాన రహదారి విస్తరణ పనులను త్వరలోనే చేపడుతామని ఆర్అండ్‌బి అధికారులు తెలిపారు. సోమవారం ఈఈ శ్రావణ్, డిఈ రవిందర్‌లు ఆమనగల్లు పట్టణంలో పర్యటించి విస్తరణ చేపట్టే రోడ్డును పరిశీలించారు. బిఆర్ఎఫ్ నిధులు రూ.37 కోట్లతో ఆమనగల్లు పట్టణంలోని సందబావి నుండి తలకొండపల్లి మండల కేంద్రం వరకు రోడ్డు విస్తరణ పనులు చేపట్టనున్నారు. ఈమేరకు రోడ్లు భవనాల శాఖ ఈఈ, డిఈ పర్యటించి చేపట్టే పనుల వివరాలను పరిశీలించారు. పట్టణంలోని సురసముద్రం చెరువు అలుగుపై షాద్‌నగర్ రోడ్డులో ఉన్న వంతెనను సైతం వారు పరిశీలించారు. త్వరలోనే రోడ్డు విస్తరణ పనులు చేపడుతామని ప్రజలు సహకరించాలని వారు కోరారు. కాగా ఆర్అండ్‌బి అధికారులు వచ్చిన విషయం తెలుసుకున్న ఎస్సి, ఎస్టి మానిటరింగ్ కమిటీ సభ్యుడు నేనావత్ పత్యనాయక్, రైతుబంధు మండల కన్వీనర్ నిట్టనారాయణతో కలిసి అధికారుల వద్దకు వెళ్ళి కలుసుకున్నారు. పత్యానాయక్ వెంట జయరాంనాయక్, కమటం వెంకటయ్య, ఎనుముల రమేశ్, డేరంగుల వెంకటేశ్, వస్పుల సాయిలు, విఠాయిపల్లి రమేశ్ తదితరులు ఉన్నారు.

# వాహనాల దొంగల రిమాండ్

**మేడ్చల్, అక్టోబర్ 10, ప్రభాతవార్త :**
జల్సాలకు అలవాటు పడిన యువకులు వాహనాలదొంగతనం చేస్తూ పోలీసులకు పట్టిబడిన సంఘటన మేడ్చల్ పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. సైబరాబాద్ కమిషనర్ స్టీఫెన్ రవీంద్ర ఆదేశాల మేరకు మేడ్చల్ పోలీసులు చాకచక్యంగా దొంగలను అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించారు. ఈ సందర్భంగా మేడ్చల్‌లో ఏసీపీ రామలింగరాజు విలేకరుల సమావేశం ఏర్పాటు చేసి వివరాలను వెల్లడించారు. ఏసీపీ తెలిపిన వివరాల ప్రకారం నిర్మల్ జిల్లాలోని రాంనగర్‌తో పాటు పలు ప్రాంతాలకు చెందిన ఐదుగురుయువకులు జల్సాలకు అలవాటు పడి ఒక గ్రూపుగా ఏర్పడ్డారు. అందులో మహమ్మద్ ఇమ్రాన్ (18),సుమేర్ అహమ్మద్ ఖాన్ (20), షేఖ్ షరాజ్ అలీ (19), సల్మాన్ (26), అద్నాన్ (16)లుతమ నివాసానికి దూరంగా ఉండే ప్రాంతంలో ద్విచక్ర వాహనాలను దొంగలించి నిర్మల్ ప్రాంతానికి చెందిన గాయల్ బాబాకు రూ. 10 వేల నుంచి రూ 15 వేలకు ఒక్కో వాహనాన్నిఅమ్మి వచ్చిన డబ్బులను అందరూ సమానంగా పంచుకుని జల్సాలు చేసేవారు. వీరుదొంగతనాలు ఎవరికి తెలియకుండా చేస్తూ పోలీసులకు సవాల్‌గా మారారు. ఈ క్రమంలో గత సెప్టెంబర్ నెల 30న రాత్రి సమయంలో మేడ్చల్‌లో ఒక పల్సర్, కేటీఎం బైక్‌లను దొంగలించారు. ఈ కేసును నమోదు చేసుకున్న పోలీసులు విచారణ చేపట్టారు. సీసీ పుటేజి ఆధారంగా చాకచక్యంతో దొంగలను అదుపులోకి తీసుకున్నారు. వారి వద్ద నుంచిరెండు బజాజ్ పల్సర్ బైక్‌లు, కేటీఎం డ్యూక్, హోండా ఆక్టీవ్ వాహనాలను స్వాదీనంచేసుకున్నారు. ఐదుగురు దొంగలో అద్నాన్ అనే నిందితుడుతో పాటు వాహనాలు కొనుగోలు చేసే గాయల్‌బాబా పరారీలో ఉన్నట్లు ఏసీపీ తెలిపారు. ఈ కార్యక్రమంలో మేడ్చల్ సీఐ రాజశేఖర్‌రెడ్డి, ఎస్ఐలు పాల్గొన్నారు.



వివరాలు వెల్లడిస్తున్న ఏసీపీ రామలింగరాజు

# మరో రాయలసీమగా రాళ్లగుడుపల్లి..

**-వేటకొడవళ్లతో యువకుడిపై దాడీ**
**-గాంధీ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న బాధితుడు..**
**-పరారీలో నిందితులు..**

**వికారాబాద్, అక్టోబర్ 10, ప్రభాతవార్త:** ఫ్యాక్షన్ గొడవలకు పెట్టింది పేరు రాయలసీమ అనే నానుడి ఉంది. అదే తరహా సంఘటన వికారాబాద్ జిల్లాలో సోమవారం చోటు చేసుకుంది. వికారాబాద్ జిల్లా మోమిన్‌పేట మండలం రాళ్ళగుడుపల్లిలో ఓ యువకుడిపై పలువురు వ్యక్తులు పట్టపగలే వేటకొడవళ్ళతో దాడీ చేసి హత్యాయత్నానికి పాల్పడ్డారు. ఈ సంఘటన చూసిన పులువురు గ్రామస్తులు రాయలసీమ ఫ్యాక్షన్ గొడవలను తలపించిందని నివ్వెరపోయారు. ఈ సంఘటనకు సంబంధించి బాధిత కుటుంబ సభ్యులు, పోలీసులు తెలిపిన వివరాలిలా ఉన్నాయి. మోమిన్‌పేట మండలం రాళ్ళగుడుపల్లి గ్రామానికి చెందిన గౌండ్ల లక్ష్మీదాస్‌గౌడ్, అతని స్నేహితుడు ముళ్ళని శ్రీను ఆదివారం రాత్రి సమయంలో వారి ఇంటి ముందు నిలబడి మాట్లాడుకుంటున్నారు. ఇంతలో అదే గ్రామానికి చెందిన గొంగుళూరు అశిరెడ్డి, ప్రసాద్‌గౌడ్‌లు కలిసి లక్ష్మీదాస్, అతని సోదరుడు శ్రీకాంత్‌రెడ్డిని బూతులు తిడుతూ దాడీకి పాల్పడ్డారు. అక్కడే ఉన్న గ్రామస్తులు కలుగజేసుకుని వారిరువురికి నచ్చచెప్పి పంపించారు. ఈ విషయం మనసులో పెట్టుకున్న అశిరెడ్డి, అతని మిత్రుడు ప్రసాద్‌గౌడ్‌లు సోమవారం ఉదయం గౌండ్ల లక్ష్మీదాస్ పై వేటకొడవళ్ళతో వెంబడించి దాడీ చేసి హత్యాయత్నానికి పాల్పడ్డారు. తదనంతరం మీ అన్నను నరికి పారేసాం..తీసేకెళ్ళండి అంటూ బాధితుడు సోదరుడు శ్రీకాంతగౌడ్‌కు ఫోన్ చేసి నింధుతులు పరారయ్యారు. వెంటనే సంఘటన స్థలానికి చేరుకున్న శ్రీకాంత్‌గౌడ్ తన అన్న రక్తపు మడుగులో ఉండటాన్ని చూసి బోరున విలపించాడు. విషయాన్ని స్థానిక పోలీసులకు సమాచారం అందించి తీవ్ర గాయాలపాలైన లక్ష్మీదాస్ గౌడ్‌ను చికిత్స నిమిత్తం నగరంలోని గాంధీ ఆసుపత్రికి తరలించారు. ప్రస్తుతం లక్ష్మీదాస్ పరిస్థితి విషమంగా ఉన్నట్లు వైద్యులు తెలిపారని బాధితుడు కుటుంబ సభ్యులు తెలిపారు. బాధితుడి కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు మోమిన్‌పేట్ ఎస్ఐ విజయ్‌ప్రకాష్ తెలిపారు.

## అక్రమంగా తరలిస్తున్న రేషన్ బియ్యం పట్టివేత

**కొడంగల్,అక్టోబర్ 10ప్రభాతవార్త**
అక్రమంగా రేషన్ బియ్యాన్ని తరలిస్తున్న బోలేరో వాహానాన్ని పట్టుకొని సీజ్ చేసి కేసు నమోదు చేసినట్లు ఎస్సై రవిగౌడ్ తెలిపారు.ఎస్సై కథనం మేరకు.. సోమవారం ఉదయం కొడంగల్ మండల కేంద్రంలో వాహానాలను తనిఖీ చేస్తున్న సమయంలో దోమ మండలం బుడ్లాపూర్ నుంచి కర్నాటక రాష్ట్రం గుర్మిట్‌కల్‌కు 20 క్వింటాళ్ళ రేషన్ బియ్యాన్ని తరలిస్తున్న టీఎస్07యూఏ6940 బోలేరో వాహానాన్ని పట్టుకోవడం జరిగిందన్నారు.సీజ్ చేసిన రేషన్ బియ్యాన్ని సివిల్ సప్లయ్ డిప్యూటీ తహశీల్దార్‌కు సమాచారం అందించగా అధికారి పరిశీలించి పీడీఎస్ బియ్యంగా గుర్తించడంతో బోలేరో వాహానాన్ని సీజ్ చేసి కేసు నమోదుతో పోలీస్‌స్టేషన్‌కు తరలించడం జరిగిందని ఎస్సై తెలిపారు.



అక్రమంగా రేషన్ బియ్యాన్ని తరలిస్తు పోలీసులకు పట్టుబడిన బోలేరో వాహనం

# ప్రజావాణిలో వచ్చిన సమస్యల పరిష్కారానికి చర్యలు

**-మేడ్చల్ జిల్లా అదనపు కలెక్టర్లు**
**-ప్రజావాణిలో వచ్చిన 32వినతులు**

**మేడ్చల్ జిల్లా ప్రతినిధి అక్టోబరు 10, ప్రభాతవార్త**
ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా ప్రజల నుంచి వచ్చిన సమస్యలపై వినతులు, ఫిర్యాదులు, ధరఖాస్తులను వచ్చిన వాటిని పరిశీలించి వెంటనే పరిష్కరించటానికి చర్యలు తీసుకోవటం జరుగుతుందని మేడ్చల్ జిల్లా అదనపు కలెక్టర్లు నర్సింహ్మారెడ్డి, జాన్‌శ్యాంసన్‌లు పేర్కొన్నారు. సోమవారం మేడ్చల్ జిల్లా నూతన కలెక్టరేట్‌లో ప్రజావాణి కార్యక్రమం జరిగింది. జిల్లా ప్రజల నుంచి 32 ధరఖాస్తులు, వినతులు, ఫిర్యాదులు అందినట్లు వివరించారు. ఈ సందర్భంగ జిల్లా అదనపు కలెక్టర్లు నర్సింహ్మారెడ్డి, జాన్‌శ్యాంసన్‌లు పేర్కొంటూ ప్రజావాణిలో ప్రజల నుంచి వచ్చిన వాటిని పరిష్కరించటానికి సంబంధిత అధికారులు వెంటనే స్పందించి చర్యలు చేపట్టాలన్నారు. వినతులు,ధరఖాస్తులు,ఫిర్యాదులపై పెండింగ్‌లో పెట్టకుండ వెంటనే త్వరగా పరిష్కరించేలా జిల్లా అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. ప్రజల ఇబ్బందులు తీర్చాల్సిన బాధ్యత అధికారులపై ఉందని, వీలైనంత త్వరగా పరిష్కరించాలని జిల్లా అదనపు కలెక్టర్లు అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో డిఆర్ఓ లింగ్యానాయక్, పలువురు జిల్లా అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.



.మేడ్చల్ జిల్లా కలెక్టరేట్‌లో జరిగిన ప్రజావాణిలో ప్రజల నుంచి ధరఖాస్తులు స్వీకరించి మాట్లాడుతున్న జిల్లా అదనపు కలెక్టర్లు నర్సింహ్మారెడ్డి, జాన్‌శ్యాంసన్, అధికారులు

# కుక్కలదాడిలో 23 మేకలు మృత్యువాత

**-కుక్కల బెడదతో ప్రజలకు ఇబ్బందులు**

**ఘట్‌కేసర్, అక్టోబర్ 10, ప్రభాతవార్త:**
ఊరకుక్కలు రెచ్చిపోయి గ్రామాలపై పడుతున్నాయి. కుక్కల బెడద అధికమైన ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నాయి. రోజురోజుకు కుక్క కాటుకు గురవుతున్న బాధితుల సంఖ్య పెరుగుతోంది. కుక్క కాటుతో నిత్యం ఘట్‌కేసర్ సామాజిక ఆసుపత్రికి బాధితులు వచ్చి చికిత్స చేయించుకుంటున్నారు. మనుషులతో పాటు మూగజీవాలపై కుక్కలు గుంపులుగా దాడిచేస్తున్నాయి. తాజాగా కుక్కలగుంపు మేకలమందపై దాడి చేయగా 23 జీవాలు మృత్యావాత పడిన సంఘటన ఘట్‌కేసర్ మండలంలో చోటుచేసుకుంది. మర్రిపల్లిగూడెం గ్రామానికి చెందిన మేకల శ్రీశైలంకు చెందిన మేకలమందపై ఊరకుక్కలు దాడి చేశాయి. రాత్రి మేకల దొడ్డికి తలుపువేసి ఇంటికి వెళ్లగా రాత్రి కుక్కలు దొడ్డిలోపకి ప్రవేశించి మేకలపై విరుచుపడ్డాయి. మేక పిల్లలను కుక్కలు గాయపరచి రక్తం పీల్చడంతో 23 జీవాలు చనిపోయాయి. శ్రీశైలం దొడ్డి వద్దకు వచ్చి చూడగా మేకలు చనిపోయి ఉండటంతో ఆందోళనకు గురయ్యాడు. మేకలకు కరిచిన గాయాలు ఉండటంతో కుక్కలు దాడి చేసినట్లు తెలిపారు. శ్రీశైలం కుటుంబసభ్యులు చేరుకొని చనిపోయిన మేకలను చూసి బోరున విలపించారు. ఈమేరకు మండల పశువైద్యాధికారిణి పద్మినికి సమాచారం ఇచ్చారు. గతంలో కూడా కుక్కలు మేకల మందపై దాడి చేసినట్లు వారు వాపోయారు. మేకల పెంపకంతో జీవనోపాధి పొందుతున్న తమకు కుక్కల దాడితో దాదాపు లక్ష రుపాయల వరకు నష్టం జరిగిందని తమకు అధికారులు సాయం అందించాలని కోరారు. సర్పంచ్ చిలుగూరి మంగమ్మ సాయిలు, జిల్లా గొర్రెలకాపరుల సంఘం అధ్యక్షులు మేకల కుమార్, వార్డుసభ్యులు చేరుకొని చనిపోయిన మేకలను పరిశీలించి బాధితుడు శ్రీశైలంను పరామర్శించారు. గ్రామంలో కుక్కల బెడద నివారణకు పంచాయతీ అధికారులు, ప్రజాప్రతినిధులు వెంటనే తగిన చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.



మర్రిపల్లిగూడలో కుక్కలదాడిలో మృతిచెందిన మేకలు

## సీఎం సహాయ నిధి చెక్కు అందజేత

**ఘట్‌కేసర్, అక్టోబర్ 10, ప్రభాతవార్త:** ముఖ్యమంత్రి సహాయనిధి పథకం ద్వారా బాధితులకు ప్రభుత్వం నుంచి వైద్యఖర్చులు అందుతాయని ఘట్‌కేసర్ మున్సిపల్ వైస్‌చైర్మన్ పలుగుల మాధవరెడ్డి అన్నారు. పుర పాలక సంఘం కార్యాలయ ఆవరణలో సోమవారం ముఖ్యమంత్రి సహా యనిధి చెక్కును లబ్దిదారుకు అందజేశారు. 14వ వార్డుకు చెందిన మొ యిజుద్దీన్ అనారోగ్యంతో ప్రైవేటు ఆసుపత్రిలో చికిత్స చేయించుకోగా వైద్యఖర్చులు అధికం కావడంతో ముఖ్యమంత్రి సహాయనిధి పథకానికి ధరఖాస్తు చేసుకున్నాడు. ఈమేరకు రాష్ట్ర కార్మికశాఖ మంత్రి చామకూర మల్లారెడ్డి ద్వారా సిఎం ఆర్ఎఫ్ నుంచి రూ.60 వేలు మంజూరు కావడంతో వైస్‌చైర్మన్ మాధవరెడ్డి, కౌన్సిలర్లు కొమ్మగోని రమాదేవి, బండారి అంజనేయులుగౌడ్, కోఆప్షన్‌సభ్యులు ఎస్‌కె.శౌకత్‌మియాలు చెక్కును మొయిజుద్దీన్‌కు అందజేశారు.



మున్సిపల్ కార్యాలయ ఆవరణలో సీఎం ఆర్ఎఫ్ చెక్కు అందజేస్తున్న వైస్‌చైర్మన్ మాధవరెడ్డి

## ఇళ్ల ఆవరణలో చెట్ల కొట్టివేతపై అభ్యంతరం



ఘట్‌కేసర్ బాలాజీనగర్‌లో చెట్లకొమ్మలు తొలగిస్తున్న మున్సిపల్ సిబ్బంది

**ఘట్‌కేసర్, అక్టోబర్ 10, ప్రభాతవార్త:**
ఘట్‌కేసర్ మున్సిపల్ బాలాజీనగర్‌లో ఇళ్ల ఆవరణలోని చెట్లను నరికివేయడంపై స్థానికులు అభ్యంతరం వ్యక్తం చేస్తున్నారు. పెద్దగా పెరిగిన కానుగు చెట్ల కొమ్మలు సీసీ రోడ్డుకు రోడ్డుకు అడ్డంగా వస్తుండటంతో వాహనాల రాకపోకలకు ఇబ్బంది కల్గుతుందని కాలనీవాసులు ప్రజాప్రతినిధులకు చెప్పడంతో సోమవారం మున్సిపల్ సిబ్బంది చేరుకొని కొమ్మలను నరికివేశారు. గత కొన్ని సంవత్సరాలుగా పెంచిన చెట్లు ఏపుగా పెరిగి నీడ, పచ్చదనం, ప్రాణవాయువు ఇస్తుండగా తమకు సమాచారం ఇవ్వకుండా ఇంటి ఆవరణలోని చెట్లను కొట్టి వేసి ట్రాక్టర్‌లో కొమ్మలు నింపుకొని వెళ్లారని కొమ్మిడి శ్రీధర్‌రెడ్డి ఆందోళన వ్యక్తం చేశారు. రోడ్డుకు అడ్డంగా లేని కానుగు చెట్లను మున్సిపల్ సిబ్బ ంది కిందకు నరికివేశారని ఈచర్యపై తాము అభ్యంతరం తెలియజేశామని అయినా పట్టించుకోకుండా కొట్టివేయడం తగదన్నారు. ప్రభుత్వం మొక్కలు నాటి పెంచాలని ప్రజలకు తెలియజేస్తుండగా ఇక్కడ మాత్రం ఇళ్ల ఆవరణలో పెంచిన చెట్లను ఇష్టానుసారంగా నరికివేస్తున్నారని దీనిపై ఉన్నత స్థాయి అధికారులకు ఫిర్యాదు చేయనున్నట్లు తెలిపారు.

## ముస్లిం మహిళ పెళ్లికి ఆర్థిక సహాయం



మహిళ వివాహానికి ఆర్థిక సహాయం అందజేస్తున్న ఆలుగడ్డ ప్రవీణ్‌యాదవ్

**షాద్‌నగర్, అక్టోంబర్ 10, (ప్రభాతవార్త) :**
షాద్‌నగర్ మున్సిపల్ పరిధిలోని 22 వార్డుకు చెందిన పెద ముస్లీం మహిళ వివాహానికి మాజీ కౌన్సిలర్ ఆలుగడ్డ పుష్పమ్మ, టీపీసీసీ సెక్రెటరీ ఆలుగడ్డ ప్రవీణ్‌యాదవ్‌లు సోమవారం రూ.11వేల ఆర్థిక సహాయం అందజేశారు. ఈ సందర్భంగా ఆలుగడ్డ ప్రవీణ్‌యాదవ్ మాట్లాడుతూ... కాలనీల్లో ఉండే మహిళల వివాహానికి ఆర్థికంగా ఇబ్బందులు పడుతున్నారన్న సమాచారం తెలియడంతో తన వంతు సహాయంగా రూ.11వేల రూపాయలను అందజేస్తున్నానని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో కాలనీ పెద్దలు, కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.

## పూర్వ విద్యార్థుల అపూర్వ సమ్మేళనం



ఆత్మీయ సమ్మేళనంలో పూర్వ విద్యార్థులు

**షాబాద్, అక్టోబర్ 10, ప్రభాతవార్త :**
షాబాద్ మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 1985-86 విద్యాసంవత్సరంలో చదువుకున్న పూర్వ విద్యార్థులు సోమవారం కలుసుకుని తీపి జ్ఞాపకాలు పంచుకున్నారు. చిన్నతనంలో ఏర్పడిన స్నేహబంధం ఎప్పటికి మరిచిపోనిది, విడదీయరానిదని గుర్తు చేసుకున్నారు. వ్యాపార, ఉద్యోగ, కుటుంబాల రీత్యా ఎక్కడెక్కడో స్థిరపడినవారు ఒక్కచోటికి రావడం ఆనందానికి అవధులు లేకుండా పోయాయి. ఈరోజు ఎంతో సంతోషంగా ఉందని పూర్వ విద్యార్థులు సందడిగా గడిపారు. ఈకార్యక్రమంలో పూర్వ విద్యార్థులు గడ్డం రమేష్‌గుప్తా, సాయిరాంగుప్త, దర్పల్లి రాజుగౌడ్, జడల రవిగౌడ్, బస్వరాజ్, భీమ్మచారి, సురేష్, మహేందర్‌రెడ్డి, వెంకటేష్‌గౌడ్.కె.రాజు తదితరులు ఉన్నారు.

## పంక్చర్ షాపును ధ్వంసం చేసిన దుండగులు



పంక్చర్ షాపును ధ్వంసం చేసిన గుర్తుతెలియని వ్యక్తులు

**షాబాద్, అక్టోబర్ 10, ప్రభాతవార్త :**
గుర్తుతెలియని వ్యక్తులు పంక్చర్ షాపును ధ్వంసం చేసిన సంఘటన షాబాద్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఆదివారం రాత్రి చోటుచేసుకుంది. బాధితులు, గ్రామస్థులు తెలిపిన వివరాల ప్రకారం.... షాబాద్ మండలం చందన్‌వెల్లి గ్రామానికి చెందిన మహ్మద్ సలామ్ తన జీవనోపాధికి కోసం గ్రామ శివారులోని పంక్చర్‌షాప్ పెట్టుకుని జీవనం గడుపుతున్నాడు. ఆదివారం రాత్రి గుర్తుతెలియని వ్యక్తులు కూల్చివేశారు. జేసీబీ సహాయంతో కూల్చివేసినట్లు గుర్తులు కనిపిస్తున్నాయని బాధితుడు తెలిపారు. పోలీసులకు ఫిర్యాదు చేసినట్టు తెలిపారు. ఈ దారుణానికి కారణమైనటువంటి వాళ్లను వెంటనే పట్టుకుని శిక్షించాలని బాధితుడు కోరారు.

## సిఎం రిలీఫ్ ఫండ్ చెక్కు పంపిణీ



అలియాబాద్ గ్రామానికి చెందిన బాధితులు రాంచంద్రారెడ్డికి సిఎం రిలీఫ్‌ఫండ్ చెక్కును అందజేసిన శామీర్‌పేట మండల రైతుబంధు అధ్యక్షులు కె.కృష్ణారెడ్డి,పాల్గొన్న తదితరులు

**శామీర్‌పేట, అక్టోబరు 10, ప్రభాతవార్త**
అలియాబాద్ గ్రామానికి చెందిన బాధితులు కె.రాంచంద్రారెడ్డికి ఆరోగ్య సేవల నిమిత్తం సిఎం రిలీఫ్‌ఫండ్ నుంచి 60వేల రూపాయలు ఆర్థిక సహాయం మంజూరు అయినట్లు శామీర్‌పేట మండల రైతుబంధు అధ్యక్షులు కె.కృష్ణారెడ్డి తెలిపారు. సోమవారం శామీర్‌పేట మండలంలోని అలియాబాద్ గ్రామానికి చెందిన బాధితులు రాంచంద్రారెడ్డికి సిఎం రిలీఫ్‌ఫండ్ చెక్కును కె.కృష్ణారెడ్డి అందజేశారు. రాష్ట్ర ప్రభుత్వం నుంచి అందిన ఆర్థిక సహాయంను సద్వినియోగం చేసుకోవాలని ఆయన సూచించారు.

### వినియోగదారుల అవసరలను తీర్చడమే లక్ష్యం

నాగారం అక్టోబర్ 10,ప్రభాతవార్త : అమేజాన్ గ్రేట్ ఇండియన్ ఫెస్టివల్‌లో భాగంగా,అమేజాన్ పే విన్ ఏ సూపర్ ఆఫర్‌ను ప్రకటించింది.ఇది కస్టమ ర్స్ తాము కోరుకున్న షాపింగ్ ఆఫర్‌ను క్లెమ్ చేయడానికి వీలు కల్పిస్తుంది. విన్ ఏ సూపర్ ఆఫర్ కోసం కస్టమర్స్ ఈ క్రింది మూడు సులభమైన స్టెప్స్ అనుసరించవచ్చు అమేజాన్ పై ఏదైనా సూపర్ ఆఫర్ క్లిక్ చేయండి మరియు మీరు ఇష్టపడే షాపింగ్ ఉత్పత్తి లేదా శ్రేణిని ఎంచుకోవచ్చని అదే శ్రేణిలో ఏదైనా ఉత్పత్తిని కొనుగోలు చేయడానికి ఉపయోగించబడుతుందని వెల్లడించింది.

# ఆసరా పెన్షన్ల పంపిణీ



పెన్షన్ డబ్బులు అందిస్తున్న ఎంపిపి హేమీబాయి.

**బొంరాస్‌పేట్, అక్టోబర్10, ప్రభాతవార్త :**
బొంరాస్‌పేట్ మండలం మేడిచెట్టుతాండ, బోడబండతాండ, నాగిరెడ్డిపల్లి గ్రామ పంచాయతీలో ఎంపిపి హేమీబాయి, సర్పంచ్‌లు జ్యోతి, హన్మంతు, ఎంపిటీసి తిరుపతయ్య, లబ్ధిదారులకు ఆసరా పెన్షన్లను సోమవారం నాడు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం కొత్తగా మంజూరు చేసిన పెన్షన్ల డబ్బులను లబ్దిదారులకు అందించడం జరిగిందన్నారు. మేడిచెట్టుతాండలో 13మంది, నాగిరెడ్డిపల్లిలో 20మంది లబ్ధిదారులకు కొత్తగా పెన్షన్ డబ్బులను అందించడం జరిగిందన్నారు. రాష్ట్రంలో గతంలో ఎన్నడూ లేనివిధంగా 50లక్షల మందికి కొత్తగా పెన్షన్లను మంజూరు చేయడం, ఇంత భారీస్థాయిలో వృద్ధులు, వితంతువులు, దివ్యాంగులు, ఒంటరి మహిళలు, బీడీ కార్మికులకు ఆసరా పెన్షన్లు అందిస్తున్న ఏకైకప్రభుత్వం భారత్ రాష్ట్ర సమితి ప్రభుత్వం అన్నారు. పెన్షన్ రానివారిలో అర్హులైన వారు ఉంటే మీసేవా కేంద్రాల ద్వార దరఖాస్తు చేసుకోవాలని వారు సూచించారు. ఇంటి పెద్దకొడుకుగా ఆసరా అందించిన సిఎం కేసిఆర్ ఇంటి పెద్దకొడుకుగా తమకు కొత్తగా పెన్షన్‌లను అందించారు. అయనకు జీవితాంతం రుణపడి ఉంటామని తాండకు చెందిన లబ్ధిదారులు తన సంతోషాన్ని వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్‌లు, బిఆర్ఎస్ యూత్ నాయకులు హర్యనాయక్, విట్టల్‌నాయక్, సోమ్లనాయక్, హన్మయ్యనాయక్, ఆసరా లబ్ధిదారులు పాల్గొన్నారు.

## జాతీయ ఆహార భద్రతా చట్టం 2013పై సూచనలు,సలహాలు ఇవ్వవచ్చు : డిఇఓ

### -12వ తేదీలోపు ఆన్‌లైన్‌లో పంపాలి

**మేడ్చల్ జిల్లా ప్రతినిధి అక్టోబరు 10, ప్రభాతవార్త**
జాతీయ ఆహార భద్రతా చట్టం 2013 పై రాష్ట్ర స్థాయి అవగాహన కార్యక్రమంలో భాగంగ సూచనలు, సలహాలు ఈ నెల 12వ తేదీలోపు ఆన్‌లైన్‌లో తెలంగాణ ఆహారభద్రత కమిషన్ కార్యాలయానికి ప్రతి ఒక్కరు తెలియజేయవచ్చని మేడ్చల్ జిల్లా విద్యాశాఖ అధికారి విజయకుమారి పేర్కొన్నారు. సోమవారం ఆమె పేర్కొంటూ మేడ్చల్-మల్కాజ్‌గిరి జిల్లాలోని సాధారణ పౌరులు, అధికారులు, కార్మికులు, విద్యార్థులు, ఉపాధ్యాయులు, ఈ చట్టాన్ని అమలు పరుస్తున్న అధికారులు లబ్దిదారులు, ఇందులో తప్పకుండ పాల్గొనాలని కమిషన్ కోరుతున్నట్లు వివరించారు. ఆహార భద్రత, పౌష్టికాహారం, అంటే ఏమిటో దాని అవసరం ఏమిటో, ఇప్పటి వరకు ఈ అంశంపైన జరిగిన అధ్యయనాల గురించి, జాతీయ ఆహారభద్రత చట్టంపై ప్రజలకు, అధికారులకు, అవగాహన, దాని అమలుపట్ల తెలంగాణ ప్రభుత్వం ఆరోగ్య సూచికల్లో సంభవించిన మార్పుల గురించి అదే విధంగ చట్టం వల్ల కలిగే లాభాలు ఏమిటో, అవి ఎంత ముఖ్యమైనదో, ఎంత అవసరమైనవో, చట్టం యొక్క లబ్దిదారులు ఎవరు, వాళ్ల హక్కులు బాధ్యతలు ఏమిటి, వివిధ స్థాయిలలో ఆ చట్టాన్ని అమలు పరిచేది ఎవరు, ఆ ఏర్పాటు ఎలా ఉన్నాయో, ఉండాలో, తెలిపే విధంగ కార్యక్రమం ఉంటుందని ఆమె వివరించారు. ప్రజాపంపిణీ వ్యవస్థ సమగ్ర శిశువు అభివృద్ధి పథకం, మధ్యాహ్నభోజనం పథకం అమలు, కెసిఆర్ కిట్ల వల్ల కలిగే ప్రసూతి ప్రయోజనాలు సంబంధిత వివరాలు వీటి అమలులో ఎదరు అవుతున్న సమస్యలు, పరిష్కార మార్గాలు, తదితర అంశాలతో పాటు 1000 నుంచి 3000పదాలకు మించకుండ సమగ్ర నోట్స్ రూపంలో రాసి పిడిఎఫ్‌గా పంపాలని డిఇఓ తెలిపారు.

పవర్ పాయింట్ ప్రజంటేషన్ 20నుంచి 25స్లైడ్స్ తీసుకుని తయారు చేయాలని వీటిని ఈ నెల 12వ తేదీలోపు పూర్తి వివరా లతో పంపాలని, ఉత్తమ ఎంట్రీలకు మెమెంటోతో పాటు ప్రత్యేక ప్రశంసా పత్రాలు ఉంటాయని జిల్లా విద్యాశాఖఅధికారి విజయకుమారి వివరించారు. తెలంగాణ స్టేట్2017 మెయిల్‌కు పంపాలని, వివరాలకు డిఇఒను, సంబంధిత అధికారులను సంప్రదించవచ్చు.

# పొన్నాల్ చెరువులో అనుమానాస్పద స్థితిలో వ్యక్తి మృతి

### -మిస్సింగ్ కేసు నమోదు..మృతదేహం లభ్యం

**శామీర్‌పేట, అక్టోబరు 10, ప్రభాతవార్త**
పొన్నాల్ గ్రామానికి చెందిన జాజల నర్సింహ్మ (30) అనే వ్యక్తి అనుమానస్పద స్థితిలో మృతిచెందాడు. పొన్నాల్ గ్రామ చెరువులో ఆయన మృతదేహం సోమవారం మధ్యాహ్నం 3.30గంటల సమయంలో లభించింది. ముందుగా ఆయన కనిపించటం లేదని మిస్సింగ్ కేసు నమోదు అయింది. శామీర్‌పేట పోలీసుల, స్థానికుల కథనం ప్రకారం పొన్నాల్ గ్రామానికి చెందిన జాజల నర్సింహ్మ (30) ట్రాక్టర్ డ్రైవర్‌గా పనిచేస్తారని, ఆదివారం ఉదయం ఇంటి నుంచి వెళ్లి తిరిగి రాలేదు. అయితే ఆదివారం రోజున ఇంటి నుంచి ఉదయం 6గంటల సమయంలో పనిమీద వెళ్లినట్లు, ఆ తరువాత ఉదయం 11గంటలకు ఇంటికి వచ్చి అన్నం తిని పడుకున్నట్లు, ఆ తరువాత గ్రామానికి చెందిన పోతుగంటి సుధాకర్‌రెడ్డి వచ్చి నర్సింహ్మను బైక్‌పైన తీసుకవెళ్లినట్లు, తిరిగి ఇంటికి రాలేదని అయితే తన కుమారుడు నర్సింహ్మ రాలేదని ఆయనను అడిగితే తనకు తెలియదని సమాధానం ఇచ్చినట్లు, రాత్రి వరకు కూడ నర్సింహ్మ ఇంటికి చేరుకోలేదని దీంతో నర్సింహ్మ కనిపించటం లేదని సోమవారం ఉదయం శామీర్‌పేట పోలీసులకు తల్లి బాలమణి ఫిర్యాదు చేసినట్లు వివరించారు. అయితే సోమవారం మధ్యాహ్నం 3.30గంటల సమయంలో పొన్నాల్ చెరువులో నర్సింహ్మ మృతదేహం ఉన్నట్లు గుర్తించినట్లు వెంటనే పోలీసులకు సమాచారం అందించినట్లు వివరించారు. అయితే పొన్నాల్‌లో డ్రిప్ పైప్ పోయిందని ఈ విషయంలో నర్సింహ్మతో పాటు మరి కొందరిని కూడ కొందరు మందలించినట్లు సమాచారం. అయితే మిగతా వారు ఉన్నట్లు, నర్సింహ్మ మాత్రం లేరని, పొన్నాల్ చెరువులో నర్సింహ్మ మృతదేహం లభించటం, నర్సింహ్మ మృతి అనుమాన స్పదంగ ఉందని భావిస్తున్నట్లు పేర్కొన్నారు. ఈ సంఘటనకు సంబంధించి మృతికి కారణాలు తెలియాల్సి ఉంది. పోలీసులు మృతదేహన్ని పోస్టుమార్టం నిమిత్తం హాస్పిటల్ మార్చురికి తరలించారు. శామీర్‌పేట పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

## గజ్వేల్‌లో కాంగ్రెస్ జెండా ఎగురవేస్తాం

### -టిపిసిసి నాయకుడు జశ్వంత్‌రెడ్డి

**గజ్వేల్, అక్టోబర్ 10 (ప్రభాతవార్త):** రాహుల్‌గాంధీ చేపడుతున్న జోడో యాత్రకు సంఘీభావంగా టిపిసిసి నాయకులు మాదాడి జశ్వంత్‌రెడ్డి గత మూడురోజుల నుండి గజ్వేల్ నియోజకవర్గంలో పాదయాత్ర చేపట్టారు. పాదయాత్రలో భాగంగా నాచారం నుండి గజ్వేల్ పట్టణానికి చేరుకున్నారు. అనంతరం ప్రజ్ఞాపూర్ నుండి క్యాసారం గ్రామానికి పాదయాత్రగా వెళ్ళారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలన్నారు. దేశంలో వివిధ రాష్ట్రాల మీదుగా రాహుల్‌గాంధీ పాదయాత్రతో కాంగ్రెస్ పార్టీ ఆదరణ మరింత పెరిగిందన్నారు. రాహుల్‌గాంధీ చేస్తున్న పాదయాత్రకు సంఘీభావంగా తాను గజ్వేల్ నియోజకవర్గంలోని అన్ని మండలాలకు పాదయాత్ర నిర్వహిస్తున్నట్లు తెలిపారు. తాను చేస్తున్న పాదయాత్రకు ప్రజాధరణ బాగుందని, కాంగ్రెస్ పార్టీ ప్రజల గుండెల్లో ఉందన్నారు. నియోజకవర్గంలో సిఎం కెసిఆర్ చేసింది ఏమీలేదని, కల్లిబొల్లి మాటలతో కాలం గడుపుతున్నారన్నారు. రానున్న రోజుల్లో బిఆర్ఎస్ పార్టీకి ప్రజలే బుద్ది చెబుతారన్నారు. జశ్వంత్‌రెడ్డి పాదయాత్రకు అడుగడుగునా ప్రజలు పెద్దఎత్తున స్వాగతం పలకడం విశేషం. ఆయన వెంట జిల్లా కిసాన్‌సెల్ అధ్యక్షుడు బాలకృష్ణారెడ్డి, మండల మైనార్టీ అధ్యక్షుడు ఎండి.అజ్గర్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పాల్గొన్నారు.

### మహిళా రక్షణ, చట్టాలపై అవగాహన

**హుస్నాబాద్, అక్టోబరు 10, ప్రభాతవవార్త :** ఈవ్‌టీజింగ్, ఉమెన్ ట్రాఫికింగ్, బాల్యవివాహాలు, మహిళల రక్షణకు సంబంధించిన చట్టాలపై దాంతో పాటు ర్యాగింగ్, గుడ్‌టచ్, బ్యాడ్‌టచ్, షీటీంల ప్రాముఖ్యతను తెలియచేసేందుకు సోమవారం హుస్నాబాద్ మోడ్‌స్కూల్ ఆవరణలో చిన్నారులకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు, ఈ సందర్భంగా ఏఎస్ఐ మల్లేష ం ఆధ్వర్యంలోని అవగాహన కల్పించారు. ఆపద సమయంలో 100కు డయల్ చేయలని విద్యార్థులకు సూచించారు.

### ప్రమాదాలకు నిలయాలు మూల మలుపులు

**బెజ్జ ంకి, అక్టోబర్ 10, ప్రభాతవార్త :** మండల పరిధిలోని దాచారం గ్రామ శివారులో గల రోడ్డుపై ఉన్న మూల మలుపులు ప్రమాదాలకు నిలయాలుగా మారాయి. మండలకేంద్రానికి అనుసందానంగా వీరాపూర్, తోటపల్లి గ్రామాల ప్రజలకు అణువుగా ఉండేందుకు దాచారం శివారు నుంచి సుమారు మూడు కిలోమీటర్ల మేర ఏర్పాటు చేసిన రోడ్డుకు ఇరువైపుల ఎపుగా పెరిగిన పిచ్చి మొక్కలు, గడిచిన కాలంలో హరితహారం కార్యక్రమంలో భాగంగా నాటిన మొక్కలు ఎపుగా పెరిగి వాటి కొమ్మలు రోడ్డును సగానికిపైగా అవహించి ఎదురుగా వచ్చే వాహనాలు కనిపించనంత ప్రమాదకరంగా తయారయ్యాయి. ఈ మార్గం గుండా రాత్రి పగలు తేడా లేకుండా నిత్యం వందలాది వాహనదారులు తమ అవసరాల నిమిత్తం ప్రయాణిస్తుంటారు. ఈ మార్గం గుండా మూల మలుపుల కారణంగా ప్రమాదాలు జరిగి మృత్యువాత పడడంతో పాటు గాయాలపాలైన సంఘటనలు సైతం లేకపోలేదు. మూల మలుపుల వద్ద ఉన్న పిచ్చి మొక్కలను, కొమ్మలను తొలిగించి మూల మలుపుల వద్ద సూచిక బోర్డులను ఏర్పాటు చేయాలని ప్రజలు కోరతున్నారు. ప్రజాప్రతినిధులు, అధికారులు ఏ మేరకు స్పందిస్తారో వేచి చూద్దాం మరి.

## బిఆర్ఎస్ ఏర్పాటు పట్ల హర్షం

**సిద్దిపేట అర్బన్, అక్టోబర్ 10, ప్రభాతవార్త:** సిఎం కెసిఆర్ ఏర్పాటు చేసిన భారత రాష్ట్ర సమితి పార్టీని స్వాగతిస్తూ సిద్దిపేటలోని ప్రభుత్వ డిగ్రీ, పీజీ కళాశాలలో టిఆర్ఎస్‌వి ఆధ్వర్యంలో సోమవారం టపాసులు కాల్చి హర్షం వ్యక్తం చేశారు. పార్టీ సంక్షేమ ఫండ్ కోసం ఒక విద్యార్థి ఒక రూపాయి విరాళాల సేకరణ ర్వహించారు. ఈ సందర్భంగా టిఆర్ఎస్‌వి జిల్లా అధ్యక్షులు మెరుగు మహేష్ మాట్లాడుతూ 75 ఏళ్ల గణతంత్ర భారతంలో పాలకులుగా ఏలుతున్న కాంగ్రెస్, బిజెపిలు దేశానికి చేసిన మేలు ఏమీలేదన్నారు. దేశానికి కావాల్సిన వనరులు, వ్యవస్థలు ఉన్నా నీరుగార్చి నిరుద్యోగం పెంచి అకలి రాజ్యంగా మార్చారని అవేదన వ్యక్తం చేశారు. భావి భారత పౌరుడిగా భారత్ రాష్ట్ర సమితికి మద్దతు సూచికగా ఒక విద్యార్థి ఒక రూపాయి విరాళం ఇవ్వాలన్నారు. నేటి విద్యార్థి యువత సిఎం కెసిఆర్, మంత్రి హరీష్‌రావు వెన్నంటి నడవాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో టిఆర్ఎస్‌వి నాయకులు భూక్య బిక్షపతి నాయక్, రెడ్డి యాదగిరి, పయ్యావుల శ్యామ్, మోకిళ్ల శ్రీకాంత్‌రెడ్డి, గిరిపల్లి మహిపాల్‌గౌడ్, బండి శ్రీకాంత్, దొడ్ల అరవింద్‌రెడ్డి, కోడెల నరేష్ యాదవ్, విజయ్, గోవిందారం రవి, గుజ్జ రాజు, రాజశేఖర్‌రెడ్డి, రాములు, శేఖర్, రమేష్, దినేష్, సంపత్, భానుచందర్, తిరుపతి, శ్రావణ్, లింగం, గణేష్, బాలరాజు, సతీష్, రఘు, బిక్షపతి, అనిల్ యాదవ్, సంపత్ తదితరులు పాల్గొన్నారు.

### రజకుల సమస్యల పరిష్కారానికి కృషి : నాగయ్య

**దుబ్బాక, అక్టోబర్ 10, ప్రభాతవార్త:** రజక సంఘం అభివృద్ధికి కృషి చేస్తానని నూతన అధ్యక్షుడు కారంకంటి నాగయ్య అన్నారు. దుబ్బాక పట్టణంలోని రజక సంఘం ఆధ్వర్యంలో నూతన కమిటీని ఎన్నుకున్నారు. రజక సంఘం అధ్యక్షుడిగా కారంకంటి నాగయ్యను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తనపై నమ్మకం ఉంచి అధ్యక్షుడిగా ఎన్నుకున్న సంఘం సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు. రజకుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని వివరించారు. మాజీ అధ్యక్షుడు కారంకంటి చ ంద్రయ్య నూతన అధ్యక్షుడు నాగయ్యతో పాటు కమిటీ సభ్యులను శాలువాలతో సత్కరించారు. కార్యక్రమంలో రజక సంఘం ఉపాధ్యక్షులు కంచర్ల శ్రీనివాస్, కోశాధికారి కారంకంటి పవన్, డైరెక్టర్ కంచర్ల లింగం, ప్రచార కార్యదర్శి కారంకంటి కనకరాజు, కార్యవర్గ సభ్యులు కంచర్ల శివకుమార్, కంచర్ల స్వామి, ఉల్లెంగుల బాలకృష్ణ, కారంకంటి వెంకటేష్, కారంకంటి అంజనేయులు, కంచర్ల మల్లేశం, రజక సంఘం సభ్యులు పాల్గొన్నారు.

### డ్రైవర్ల ఆరోగ్య భద్రత కోసం అద్భుతమైన కార్యక్రమాలు

శామీర్ పేట అక్టోబర్10, ప్రభాతవార్త : డ్రైవర్ల ఆరోగ్యమే ఉబర్ యొక్క లక్ష్యం వారి కోసం ఎన్నో అద్భుతమైన కార్యక్రమాలను ఎప్పటికప్పుడు చేపడుతుంది. అందులో భాగంగానే ఇప్పుడు మెడ్‌ట్రానిక్ ల్యాబ్స్‌తో కలిసి డ్రైవర్లకు చెవికి సంబంధించిన టెస్టులను చేయిస్తుంది. మెడ్‌ట్రానిక్‌చే మద్దతుతో నడిచే స్వతంత్ర సంస్థ ఈ మెడ్‌ట్రానిక్ లాబ్స్, మెడ్‌ట్రానికి ల్యాబ్స్ యొక్క ఫ్లాగ్‌షిప్ ప్రోగ్రామ్ శ్రుతి ఈ కార్యక్రమం దేశంలోని అతిపెద్ద అవుట్‌రీచ్ ప్రోగ్రామ్‌గా పేరు తెచ్చుకుంది ఇప్పుడు ఈ కార్యక్రమం కిందే డ్రైవర్లకు టెస్టులు నిర్వహిస్తున్నారు. దీనివల్ల డ్రైవర్‌లకు ఎక్కువసేపు ట్రాఫిక్ శబ్దానికి గురికావడం వల్ల కలిగే ప్రతికూల ప్రభావాన్ని అంచనా వేయడానికి ఉపయోగపడతాయి. అలాగే వైద్య సంరక్షణ అవసరమయ్యే కేసులను గుర్తించడంలో సహాయపడతాయన్నారు.

# సమస్యలను తీర్చే వారే ప్రజల గుండెల్లో నిలిచిపోతారు

### ఎమ్మెల్సీ యాదవరెడ్డి

**ములుగు, అక్టోబర్ 10 (ప్రభాతవార్త):**
ఏ ప్రజాప్రతినిధి అయినా అధికారంలో ఉన్నప్పుడు ప్రజలకు, గ్రామాభివృద్ధికి చేసిన పనులే చిరస్థాయిగా నిలిచిపోతాయని ఉమ్మడి మెదక్ జిల్లా ఎమ్మెల్సీ వంటేరి యాదవరెడ్డి, వంటిమామిడి ఏఎంసి చైర్మన్ జహంగీర్‌లు అన్నారు. ములుగు మండలకేంద్రానికి చెందిన మాజీ సర్పంచ్ స్వర్గీయ చింతకింది బాలమ్మ 13వ వర్ధంతి సందర్భంగా ములుగులోని బాలమ్మ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ములుగు గ్రామాభివృద్ధికి బాలమ్మ సర్పంచ్‌గా ఉన్నప్పుడు చేసిన ఎన్నో అభివృద్ధి పనులు నేడు మనముందు కనిపిస్తున్నాయన్నారు. భౌతికంగా ఆమె మనమధ్య లేకపోయినా పదవిలో ఉన్నప్పుడు తాను చేసిన అభివృద్ధి పనులు ప్రజల హృదయాల్లో గ్రామంలో చిరస్థాయిగా నిలిచిపోయాయన్నారు.



ములుగులో బాలమ్మ విగ్రహానికి నివాళులర్పిస్తున్న ఎమ్మెల్సీ వంటేరి యాదవరెడ్డి

ఈ కార్యక్రమంలో ఉమ్మడి మెదక్ జిల్లా డిసిసిబి డైరెక్టర్ బట్టు అంజిరెడ్డి, ఎంపిపి లావణ్య అంజన్‌గౌడ్, వైస్ ఎంపిపి దేవేందర్‌రెడ్డి, జిల్లా కో-ఆప్షన్ సభ్యుడు సలీం, టిఆర్ఎస్ రాష్ట్ర యువత విభాగం అధ్యక్షుడు జుబేర్, కెబిఆర్ ఫౌండేషన్ చైర్మన్ కొన్యాల బాల్‌రెడ్డి, కెఎంఆర్ ఫౌండేషన్ చైర్మన్ మురళీధర్‌రెడ్డి, ములుగు ఎస్ఐ రంగకృష్ణ, ఎంపిటిసి సభ్యులు ప్రవీణ్, లింగారెడ్డి, సూరి, శ్రీనివాస్‌గౌడ్, మండల రైతుబంధు అధ్యక్షుడు నర్సింహారెడ్డి, సర్పంచ్‌లు వెంకటరెడ్డి, కిష్టయ్య, పోచయ్య, అధ్యక్షుడు బాపురెడ్డి, కేఎస్ఆర్ ఫౌండేషన్ చైర్మన్ నర్సింహ్మారెడ్డి, రోటరీక్లబ్ నాయకులు జగన్, బాలు, మండల టిఆర్ఎస్ బిసిసెల్ అధ్యక్షుడు బాబు, తెరాస నాయకులు బాల్‌రెడ్డి, నాగేష్, శ్రీరాములు, చంద్రయ్య, శ్రీనివాస్, లక్ష్మణ్, కిష్టయ్య, మల్లారెడ్డి, నర్సింగరావు పాల్గొన్నారు.



చేవెళ్ల మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ మానసన్నగారి మాణిక్యరెడ్డి కుతురు స్మితరెడ్డి సోమవారం చేవెళ్ల వెంకటేశ్వర స్వామి దేవాయలం అభివృద్ధికి విరాళంగా 50025 రూపాయలను దేవాలయం శ్రీపాదపంతులుకు అందజేస్తున్న మానసన్నగారి మాణిక్యరెడ్డి దంపతులు (చేవెళ్ల - ప్రభాతవార్త)



నగరంలోని చేవెళ్ల మాజీ ఎమ్మెల్యే కెఎస్ రత్నంను మర్యాద పూర్వకంగా కలిసిన చేవెళ్ల మండలం కౌకుంట్ల గ్రామ ప్రజలు (చేవెళ్ల - ప్రభాతవార్త)

## మృతుడి కుటుంబాన్ని పరామర్శించిన కిషన్‌రెడ్డి



మృతదేహానికి పూలమాలవేసి నివాళ్లర్పిస్తున్న సర్పంచ్, ఎంపీటీసీలు

**మాడ్గుల, అక్టోబర్10, ప్రభాతవార్త:-**
మాడ్గుల మండలంలోని కొల్కులపల్లి గ్రామానికి చెందిన యువతకు మధుగౌడ్(22)మృతి చెందాడు. సోమవారం ఆయన కుటుంబ సభ్యులను ఆమన్‌గల్లు మార్కెట్‌కమిటీ మాజీ చైర్మెన్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు, కొల్కులపల్లి ఎంపీటీసీ సభ్యులు భట్టు కిషన్‌రెడ్డి పరామర్శించారు. మధుగౌడ్ ఆదివారం హైదరాబాద్‌లో రోడ్డు ప్రమాదములో మరణించారు. విషయం తెలుసుకున్న సర్పంచ్ భట్టు అనురాధకిషన్‌రెడ్డితో కలసి వచ్చి మృతదేహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అంతిమ సంస్కారాల కో సం 3వేల ఆర్థిక సాయం అందజేశారు. కుటుంబ సభ్యులకు మనో ధైర్యంనిచారు.

## పురుగుల మందు తాగి వ్యక్తి ఆత్మహత్య

**మొయినాబాద్, అక్టోబర్ 10, ప్రభాతవార్త :** పురుగుల మందు తాగి ఒ వ్యక్తి మృతి చెందిన సంఘటన మొయినాబాద్ పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది, పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం మోమిన్పూర్ గ్రామం మద్దూర్ మండలం నారాయనపేట్ జిల్లాకి చెందినటువంటి తునకల కిష్టప్ప తన భార్య మరియు ఇద్దరు పిల్లలతో కలిసి బ్రతుకుదేరువు కోసం మొయినాబాద్ మండలంలో గల పెద్ద మంగళారం గ్రామంలో నివాసముంటు కూలీ పని చేసుకుంటు జీవనం సాగిస్తున్నారు, కిష్టప్పకూడ తరుచు బాదపడుతుండే వారని తేది 8/10/2022 నాడు ఉదయం రోజువారిగా కూలికి వెళ్తున్నానని ఇంట్లో చెప్పి ఇంట్లో నుండి బైయలుదేరిన వ్యక్తి రాత్రి ఇంటికి తిరిగి రాకపోవడంతో మరుసటిరోజు తనని వెతుకుతూ తన భార్య తునకల మానేమ్మ వెళ్లగా మొయినాబాద్ నుండి పెద్ద మంగళారం దారిలో గల వైన్స్ వద్ద స్పృహకోల్పోయి పడి ఉన్నాడని అన్నారు, వెంటనే అతనిని అక్కడి నుండి ఆసుపత్రికి తరలించగా ఉస్మానియా ఆసుపత్రికి తరలించగా చికి త్స పొందుతు 11: 45 నిమిషాలకు మృత్తి చెందినట్లు తెలిపారు, భార్య ఇచ్చిన పిర్యాదు మేరకు తన భర్త విపరీతమైన కడుపు నోప్పి భరించలేక యేదో గుర్తు తెలియని పురుగుల మందు త్రాగి ఉంటాడని మృతుడి భార్య తెలిపిందని ఈ మేరకు పోలీసులు కేసు నమోదుచేసి ధర్యాప్తు ప్రారంభించారు,

## హత్యకేసులో నిందితునికి జివిత ఖైదు

**మొయినాబాద్, అక్టోబర్ 10, ప్రభాతవార్త :**
18 ఏండ్ల క్రితం జరిగిన హత్యకేసులో ఒ వ్యక్తికి జివిత ఖైధి శిక్షపడినట్లు మొయినాబాద్ మండల పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది, పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం మొయినాబాద్ మండలంలోని ఎల్కగూడ గ్రామంలో సుమారు 18 ఏళ్ల క్రితం జరిగిన హత్యకేసులో 8/02/2013 లో ఆలూరి లక్ష్మి ,భర్త ఎట్టయ్య నివాసం ఎల్కగూడ గ్రామం, వీరికి వివాహం జరిగింది, వారికి ముగ్గురు సంతానం కటరు ఆ తర్వాత 3 సంవత్సరాలకు మొదటి నేరస్తులైన ఆలూరు లక్ష్మి, రెండవ నేరస్తుడు అయిన ఆలూరి రాజు, ఆర్‌టీసి డ్రైవర్ వీరు ఇద్దరు మధ్య అక్రమ సంబందం పెట్టుకొని అట్టివిషయం మృతుడు అయిన ఎట్టయ్యకు తెలిసింది, భార్య భర్తల మధ్య గోడువ జరుగగా మృతుడు అదే విషయమై మొదటి నేరస్తురాలును పలు మార్లు అట్టి అక్రమ సంబందం మానుకోమని ఎచ్చరించగా, అమే అట్టిమాటలు లెక్కచేయకుండా భర్త ఎట్టయ్యను అడ్డు తోలిగించుకోని అట్టి విషయం గురించి రెండవ నేరస్తుడైన అలూరి రమేష్‌కు చెప్పగా, అట్టి మాటలను ఒప్పుకోని తన భర్తను చంపివేస్తే వారి అక్రమ సంబంధముకు ఎలాంటి అడ్డు ఉండదని పథకము వేసి భర్త ఎట్టయ్యను చంపుటకు మూడవ నేరస్తుడైన ఎండి అజార్ అమద్ పాష, రాజేంద్రనగర్ నివాసి యొక్క సహాయం తీసుకోని తేది 4/2/2013 నాడు రాజు, అజార్ హమద్ పాష కలిసి హిరో హోండా భైక్‌మీద ఎట్టయ్య ఇంటికి వెళ్లారు ఆయన నిద్రుస్తున్న సమయంలో భార్య, లక్ష్మి, ఆలూరి రాజు, ఎండి అజార్ హమ్మద్ పాష కలిసి ఊపిరి ఆగకుండా చేసి చంపివేశారు, చనిపోయిన మృతదేహన్ని తట్టు సంచిలో కట్టుకోని భైక్ పై వెళ్లి కిస్మత్‌పూర్ ప్రాంతంలో రాధరాయల్లి ఫామ్‌హౌస్ నందు ఎట్టయ మృతదేహన్ని కాల్చివేశారు, ఆతురువాత ముగ్గురు నేరస్తులను రిమాండ్‌కు పంపించారు, మొదటి నేరస్తురాలు లక్ష్మి, 3వ నేరస్తుడైన ఎండి అజార్ హమద్‌పాష ఇద్దరు చనిపోవడంతో పైన తెలిపిన హత్యకేసులో తేది 10/10/2022 నాడు నియా మెట్రోపాలిటెన్ రంగారెడ్డి జిల్లా ఎల్బినగర్ కోర్టు రెండవ నేరస్తుడైన ఆలూరి రాజుకు జివితఖైది విధించడం జరిగింది, ఇట్టి కేసును శంషాబాద్‌జోన్ డిసిపి జగదీశ్వర్ రెడ్డి ముద్దయికి శిక్ష పడేవిధంగా దగ్గరుండి పర్యావేక్షించారు,

### పారిశుద్ధ్య సేవలు అందించడంపై ప్రత్యేక దృష్టి

నాగారం అక్టోబర్10, ప్రభాతవార్త : తెలంగాణ నుండి ఏడు పట్టణాలు హైదరాబాద్ , వరంగల్, కరీంనగర్, ఖమ్మం, నిజామాబాద్, నిజాంపేట రామగుండం పట్టణాలను 2020లో ఆరంభించబడిన తమ సఫాయ్ మిత్రా సురక్షా ఛాలెంజ్‌లో భాగంగా, భారత ప్రభుత్వం హౌసింగ్ మరియు అర్బన్ అఫైర్స్ (ఎంఒహెచ్‌యుఎ) శాఖ ద్వారా 100లైట్ హౌస్ సిటిస్‌లో ఎంపికయ్యాయి. పారిశుద్యం సేవలను అందించడంలో ప్రక్రియలు యొక్క యాంత్రికీకరణ దిశగా ప్రాధాన్యతను ఇవ్వడానికి చొరవ దృష్టి కేంద్రికరిస్తుంది. రక్షణ సామాగ్రి మరియు పరికరాల లభ్యతను నిర్ధారిస్తుంది. మరియు పారిశుధ్య కార్యకర్తలు యొక్క ఆరోగ్యం మరియు భద్రతలు కోసం అనుకూలమైన పర్యావరణ వ్యవస్థను సృష్టిస్తుంది. ఏడు ఎంపికైన తెలంగాణ పట్టణాలు యొక్క మ్యాన్ హోల్ నుండి మెషిన్ హోల్ ప్రయాణాలు లైట్ హౌస్ సిటిస్‌లో కనిపిస్తాయి. సఫాయ్ మిత్రా సురక్షాకి మిసాల్, అనేది ఎంహెచ్ యుఎ సహకారంతో నేషనల్ ఫికల్ స్లడ్జ్ అండ్ సెప్టేజ్ మేనేజ్మెంట్ (ఎన్ఎఫ్ఎస్ఎస్ఎం) ద్వారా ఆరంభించబడిన జాతీయ సేకరణ దేశంలో 41 లైట్ హౌస్ పట్టణాల పారిశుద్యం ప్రయాణాలను ప్రధానాంశంగా సేకరణ చూపిస్తుంది.

## మృతుడి కుటుంబానికి ఆర్థిక సహాయం

**మర్కుక్, అక్టోబర్ 10 (ప్రభాతవార్త):** మండల కేంద్రానికి చెందిన మస్కూరి నర్సయ్య కొద్దిరోజులుగా అనారోగ్యంతో బాధపడుతూ ఆదివారం రాత్రి మృతిచెందాడు. విషయం తెలుసుకున్న సర్పంచ్ అచ్చంగారి భాస్కర్ వారి కుటుంబాన్ని సోమవారం పరామర్శించి రూ.5వేల ఆర్థిక సహాయాన్ని అందించారు. వారితో పాటు నాయకులు రాకం స్వామి, ఉన్నారు.

## వృద్ధులకు దుప్పట్లు, పండ్ల పంపిణీ

**బెజ్జంకి, అక్టోబర్ 10, ప్రభాతవార్త :** మండల పరిధిలోని గాగిళ్లాపూర్ గ్రామంలో గల వృద్ధాశ్రమంలోని వృద్దులకు ఎస్ఐ అవుల తిరుపతి జన్మదినం సందర్భంగా పండ్లు, దుప్పట్లు పంపిణీ చేశారు. అనంతరం యువజన సంఘం అధ్వర్యంలో ఎస్ఐ జన్మదిన వేడుకలను నిర్వహించారు. వృద్ధులకు దుప్పట్లు పంపిణీ చేసిన ఎస్ఐకి కృతజ్ఞతలు తెలిపారు.

## బాధితునికి ఎల్ఓసీ అందజేసిన ఎమ్మెల్యే


ఎల్ఓసీ అందజేస్తున్న ఎమ్మెల్యే

**జిల్లెడు చౌదరిగూడ, అక్టోబర్ 10,(ప్రభాతవార్త):** జిల్లెడు చౌదరిగూడ మండలంలోని తుమ్మలపల్లి గ్రామానికి చెందిన గొల్ల బాలయ్య హైదరాబాద్ నిమ్స్ ధవాఖానాలో చికిత్స పొందుతున్నారు. ఆర్థిక స్థోమత సరిపోకపోవడం వల్లన ఎమ్మెల్యే అంజయ్య యాదవ్ సహకారంతో ముఖ్యమంత్రి సహాయ నిధికి ధరఖాస్తు చేసుకున్నాడు. బాధితుని విన్నపం మేరకు ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వార మంజురు అయిన లక్షా యాభైవేల ఎల్ఓసీని సోమవారం ఎమ్మెల్యే అంజయ్యయాదవ్ బాలయ్యకు అందజేశారు. ఈ సందర్భంగా బాలయ్య ఎమ్మెల్యే అంజయ్యయాదవ్‌కు, ముఖ్యమంత్రి కేసీఆర్‌కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు రాములు, కృష్ణయ్య తదితరులు ఉన్నారు.

## అర్చకులకు వేతనాలు చెల్లించాలి

**జిల్లెడు చౌదరిగూడ, అక్టోబర్ 10,(ప్రభాతవార్త):** తెలంగాణ రాష్ట్రంలోని ధూప దీప నైవేద్య అర్చకులకు ప్రభుత్వం వేతనాలు చెల్లించాలని ధూప దీప నైవేద్య అర్చక సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు సునీల్ జోషి సోమవవారం ఒక ప్రకటనలో పెర్కోన్నారు. తెలంగాణ వ్యాప్తంగా గ్రామీణ ప్రాంతాలలోని ప్రాచీన దేవాలయాలలో ధూప దీప నైవేద్య విధులు నిర్వహిస్తున్న 3648మంది అర్చకులకు ప్రభుత్వం 2018వ సంవత్సరం నుంచి గౌరవ వేతనం రూ. 6000లు అందజేసినట్లు తెలిపారు. ప్రభుత్వం గత నాలుగు నెలల నుంచి అర్చకులకు వేతనాలు చెల్లించడం లేదని ఆయన తెలిపారు. గ్రామీణ ప్రాంతాల్లో జీవనం సాగిస్తున్న అర్చకులకు వేతనాలు రాకపోవడం వల్లన తీవ్ర ఇబ్బంది పడుతున్నట్లు ఆయన పెర్కోన్నారు. రాష్ట్ర ముఖ్య మంత్రి స్పందించి రాష్ట్రంలోని అర్చకులకు వేతనాలు చెల్లించాలని ఆయన కోరారు.

## 7వ వార్డులో విద్యుత్ సమస్య పరిష్కారం


ఆమనగల్లు 7వవార్డులో విద్యుత్ సిబ్బందితో సమస్యను పరిష్కరిస్తున్న కౌన్సిలర్ విజయ్‌కృష్ణ

**ఆమనగల్లు, అక్టోబర్10, ప్రభాతవార్త:** ఆమనగల్లు మున్సిపాలిటీ 7వ వార్డులో నెలకొన్న విద్యుత్ సమస్యకు కౌన్సిలర్ తల్లోజు విజయ్‌కృష్ణ చొరవ చూపి పరిష్కారించారు. వార్డు పరిధిలోని వెంకటేశ్వర కాలనీలో పలు చోట్ల వీధి లైట్లు మొరాయించాయి. దీంతో గత కొన్ని రోజులుగా లైట్ల వెలుగులు లేక చీకటిగా మారింది. వరుసగా కురుస్తున్న వర్షాల కారణంగా వీధి లైట్ల సమస్య తలెత్తింది. దీంతో కౌన్సిలర్ తల్లోజు విజయ్‌కృష్ణ వార్డు మొత్తం కలియతిరుగి ఎక్కడెక్కడ లైట్లు వెలగడంలేదని కనుగొన్నారు. ఈమేరకు సోమవారం మున్సిపాలిటీ విద్యుత్ సిబ్బందిని తీసుకువచ్చి సమస్యకు పరిష్కారం చూపారు. దీంతో వార్డులో నెలకొన్న విద్యుత్ సమస్య తీరడంతో వార్డు ప్రజలు హర్షం వ్యక్తం చేశారు.

## విద్యార్థులకు నోటు పుస్తకాలు పంపిణీ

**జిల్లెడు చౌదరిగూడ, అక్టోబర్ 10, (ప్రభాతవార్త):** జిల్లెడు చౌదరిగూడ మండలంలోని పెద్ద ఎల్కిచర్ల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులకు సోమవారం నోటు పుస్తకాలు పంపిణీ చేశారు. గ్రామానికి చెందిన రాజ్‌కుమార్ తన తండ్రి జ్ఞాపకార్థంగ నోటు పుస్తకాలు పంపిణీ చేసినట్లు ఆయన తెలిపారు. పాఠశాల విద్యార్థులకు 500ల నోటు పుస్తకాలు, 500 పెన్నులు పంపిణీ చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు రవీందర్‌రెడ్డి, సత్యం, సీఆర్‌పి నరేందర్, తదితరులు పాల్గొన్నారు.

## మిల్లుతో విద్యార్థులకు ఇబ్బందులు


డిప్యూటి తహసీల్దార్ శ్రీనివాస్‌కు వినతిపత్రం అందజేస్తున్న గ్రామస్థులు

**తలకొండపల్లి అక్టోబర్ 10,ప్రభాతవార్త :** రాంపూర్ గ్రామంలోని జడ్పిహెచ్ఎస్ పాఠశాల ఆవరణలో బుద్ద పలుకు మిల్లు కట్టడాని నిలిపివేయాలని పలువురు తహసీల్దార్‌కు పలువురు వినతి పత్రం అందజేశారు. సోమవారం తలకొండపల్లి మండల పరిధిలోని రాంపూర్‌లో జడ్పిహెచ్ఎస్ పాఠశాల ఆవరణలో బుద్ద పలుకు మిల్లు కట్టడానికి 5 రోజుల క్రితం ముగ్గు పోయడంతో కావున దీని వల్లన విద్యార్థులకు అనేక ఇబ్బందుల కలుగుతాయని గ్రామస్తులు ఎంఆర్ఓ, ఎంపిడిఓ, ఎంఈఓ, డిప్యూటి తహసీల్దార్‌లకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఎస్సీ రిజర్వేషన్ పరిరక్షణ సమితి జిల్లా ప్రధాన కార్యదర్శి కాకి వినోద్ మాట్లాడుతూ... మిద్దెల హరి మోహన్ రెడ్డి, అనంతర్ రెడ్డి అనే వ్యక్తి అక్రమంగా బుద్ద పలుకు ఇండస్ట్రీ కట్టడానికి ప్రయత్నాలు చేస్తున్నారని ఇప్పటికే రాంపూర్ గ్రామంలో విద్యా వ్యవస్థ మరుగున పడిపోయిందని బుద్ద పలుకు మిల్లు కట్టడాడం వల్ల విద్యార్థులు అనేక ఇబ్బందులకు గురి అవుతారని సరైన తరగతి గదులు, ప్రహారీ గోడ ఆటస్థలం మొదలైన మౌలిక వసుతులు లేక విద్యార్థులు నానా ఇబ్బందులు పడుతున్నారని అక్కడ ఇలాంటి మిల్లులు కడితే వాటి నుంచి వెలువడే వ్యర్థ పదార్థాలు, దుమ్ము ధూళి, ధ్వని కాలుష్యం పర్యావరణ కాలుష్యం వలన విద్యార్థులు అనేక రోగాల భారినపడి చదువుకు దూరమయ్యే అవకాశం ఉందని అన్నారు. పేద విద్యార్థుల జీవితాలతో చెలగాటం అడకుండా మిల్లు పనులు నిలుపువేయాలని డిమాండ్ చేశారు. ఈకార్యక్రమంలో కాకి వినోద్, మిసాల మహేష్, బోదాస్ నరసింహ, సాయి తేజ, వెంకటేష్, రాము, శ్రీకాంత్, బాలకృష్ణ, ముక్తాల ,కాకి శివ, కాకి మల్లేష్, తదితరులు పాల్గొన్నారు.

## సిఐటియు వాల్ పోస్టర్ ఆవిష్కరణ

**తలకొండపల్లి అక్టోబర్10,ప్రభాతవార్త :** సిఐటియు జిల్లా మూడవ మహాసభలు అక్టోబర్ 15,16న కొత్తూరులో జరుగుతున్న మహాసభలకు సంబంధించిన వాల్ పోస్టర్‌ను తలకొండపల్లి మండల కేంద్రంలో మండల కన్వీనర్ గుమ్మడి కురుమయ్య ఆధ్వర్యంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..ఈ నెల 15న సిఐటియు ప్రారంభ బహిరంగ సభకు మండలంలోని గ్రామపంచాయతీ, మధ్యాహ్న భోజన పథక, హమాలి ,భవన నిర్మాణ, కాంట్రాక్ట్ ఔట్ సోర్సింగ్ ,ట్రాన్స్‌పోర్టు వివిధ రంగాల కార్మికులందరూ అధిక మొత్తంలో పాల్గొని మహాసభలను విజయవంతం చేయాలని తెలిపారు.



# సిఎం కెసిఆర్ నాయకత్వంలో నవశకం ప్రారంభం

**-నందిగామలో 86 వేల చేప పిల్లలను వదిలిన జడ్పివైస్ చైర్మన్**

**నందిగామ అక్టోబర్ 10 ప్రభాతవార్త :** సంక్షేమ పథకాల స్ఫూర్తి ప్రధాత సిఎం కెసిఆర్ సారథ్యంలో బిఆర్ఎస్‌లో నవశకం ప్రారంభమైందని జడ్పివైస్ చైర్మన్ ఈట గణేష్ స్పష్టం చేశారు. సోమవారం నందిగామ మండలంలోని అంబపురం చెరువు, చెన్నయ్య చెరువు, నల్లకుంట, మర్రికుంట చెరువులో సర్పంచ్ జిల్లెల వెంకట్ రెడ్డితో కలిసి 86వేల చెప పిల్లలను వదిలారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... మత్స్య కార్మికులు ఆర్థికంగా ఎదిగి స్వయం సంవృద్ధిని సాధించేలా సిఎం కెసిఆర్ చేయూతనందిస్తున్నారని అన్నారు. మిషన్ కాకతీయ ద్వార చెరువులకు మరమ్మతులు చేపట్టడంతో చెరువులన్ని వర్షపునీటితో నిండి కళకళలాడుతున్నాయన్నారు. మత్స్యకార్మికులు చెప పిల్లలను ,చెరువులను సంరక్షించుకోవాలని సూచించారు. షాద్‌నగర్ ఎమ్మెల్యే వై. అంజయ్య యాదవ్ సహాయ సహకారంతో ,నిరంతర కృషితో నియోజకవర్గంలోని మత్స్యకార్మికులకు మహర్దశ వచ్చిందన్నారు. దేశం అభ్యున్నతి కోసం ప్రత్యామ్నాయ అజెండా ఒక్కటె దిక్సూచిగా భావిస్తున్నారని, భారత రాష్ట్ర సమితి దేశ ప్రజల ఆకాంక్షల సాధంగా నిలుస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ మెక్కొండ కుమార్ గౌడ్, శ్రీనివాసులు గూడ సర్పంచ్ చంద్రారెడ్డి, మత్స్యకార్మిక సంఘం నాయకులు గద్దం లక్ష్మయ్య, మెకానిక్ మల్లేష్, గడ్డమీద శ్రీనివాసు, బిఆర్ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.


అంబపురం చెరువులో చెపపిల్లలను వదులుతున్న జడ్పివైస్ చైర్మన్, సర్పంచ్ తదితరులు

# రైతుల సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలి


తహసీల్దార్‌కు వినతి పత్రం అందజేస్తున్న భారతీయ కిసాన్ సంఘ్ మండల అధ్యక్షులు

**షాబాద్, అక్టోబర్ 10, ప్రభాతవార్త :** రైతుల సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని భారతీయ కిసాన్ సంఘ్ మండల అధ్యక్షులు దండు యాదవరెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం షాబాద్‌లో రైతులతో సమావేశం నిర్వహించి అనంతరం డిప్యూటి తహసీల్దార్ క్రాంతికుమార్‌కు వినతి పత్రం అందజేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.... రైతుల రుణమాఫీ చేయాలన్నారు. విద్యుత్ సమస్యలు చాలా ఉన్నాయని వాటిని పరిష్కరించాలన్నారు. పంటలకు బీమా కల్పించాలన్నారు. వర్షాలకు పాడైన పంటలకు నష్టపరిహారం చెల్లించాలన్నారు. అటవి వన్యప్రాణుల నుండి పంటలను రక్షించాలన్నారు. ప్రభుత్వం రైతుల నుండి సకాలంలో ధాన్యం కొనుగోలు చేయాలన్నారు. ధరణి సమస్యలను పరిష్కరించాలన్నారు. చెరుకు చక్కెర కర్మాగారాల సమస్యను పరిష్కరించాలన్నారు. జీవో 69ని అమలుపర్చాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. పైన తెలిపిన సమస్యల పరిష్కారానికి నవంబర్13న సికింద్రాబాద్‌లో శక్తి ప్రదర్శనకు రైతులు భారీ సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలన్నారు. ఈకార్యక్రమంలో సంఘం కార్యవర్గ సభ్యులు చంద్రబాబు, వీరేశం, రామస్వామి, జగదీష్, అంజయ్య, రాములు తదితరులు ఉన్నారు.

# విద్యార్థులు పోరాటాలకు సిద్ధం కావాలి

**-పిడిఎస్‌యు చేవెళ్ల డివిజన్ ఇంచార్జి మహేందర్**

**చేవెళ్ల, అక్టోంబరు 10, ప్రభాతవార్త** తెలంగాణలో విద్యార్థులు అనేక సమస్యలతో సతమతమౌతున్నారని, విద్యార్థులు ముకుమ్మడిగా పోరాటాలకు సిద్దం కావాలని పిడిఎస్‌యు చేవెళ్ల డివిజన్ ఇంచార్జి మహేందర్ అన్నారు. సోమవారం చేవెళ్ల మండల కేంద్రంలోని అంబేద్కర్ భవన్‌లో పిడిఎస్‌యు విద్యార్థి విభాగం డివిజన్ స్థాయి కార్యకర్తల సమావేశం జరిగింది. ఈ సందర్బంగా పిడిఎస్‌యు చేవెళ్ల డివిజన్ ఇంచార్జి మహేందర్ మాట్లాడతూ విద్యారంగంలో అనేక రకాల మర్పులు తీసుకువచ్చి ప్రభుత్వ విద్యను ప్రభుత్వమే నిర్వీర్యం చేస్తుందన్నారు. ప్రస్తుతం పేద విద్యార్థులు చదువుకునేందుకు కష్టంగా మారిందన్నారు. విశ్వవిద్యాలయాల్లో టీచింగ్ నాన్ టిచింగ్ పోస్టులను భర్తి చేయకుండా కాలయాపన చేస్తుందన్నారు. రాష్ట్రంలో ఎక్కడ చూసిన సంక్షేమ హస్టళ్లల్లో పరిస్థితి చాలా ఇబ్బందికంగా ఉందన్నారు. విద్యార్థులకు పురుగుల అన్నం పెడుతున్న సంబందిత అధికారులు పట్టించుకోవడంలేదన్నారు. గత 6 సంవత్సరాల నుండి స్కాలర్‌షిప్ లు, ఫీజు రియంబర్స్ మెంట్‌లను కూడ మంజూరు చేయడం లేదన్నారు. పిడిఎస్‌యు ఆధ్వర్యంలో అదోళనలు చేసేందుకు సిదంగా ఉన్నామన్నారు. ఈ కార్యక్రమంలో పిడిఎస్‌యు నాయకులు ఖానాపూరం రాజేష్, బోజ్జ శ్రీకాంత్, అశోక్, కోజ్జంకి జైపాల్, మల్లేపల్లి సురేష్, మహేందర్, ప్రవీణ్ పాల్గోన్నారు.


చేవెళ్ల మండల కేంద్రంలోని అంబేద్కర్ భవన్‌లో పిడిఎస్‌యు విద్యార్థి విభాగం డివిజన్ స్థాయి కార్యకర్తల సమావేశంలో మాట్లాడుతున్న పిడిఎస్‌యు చేవెళ్ల డివిజన్ ఇంచార్జి మహేందర్

## ఉపాధ్యాయునిపై ఎంఈఓకు ఫిర్యాదు

**ఆమనగల్లు, అక్టోబర్10, ప్రభాతవార్త:** విధుల పట్ల నిర్లక్ష్య వైఖరి చూపడమే కాకుండా పాఠశాలకు గైర్హాజరు అవుతున్న ప్రభుత్వ ఉపాధ్యాయునిపై చర్యలు తీసుకోవాలని మండల ఇంచార్జీ ఎంఈఓకు ఫిర్యాదు చేశారు. మండల పరిధిలోని సింగంపల్లి గ్రామానికి చెందిన బి. వెంకటేశ్వర్లు సోమవారం ఆమనగల్లు మండల కేంద్రంలో ఎంఈఓ సర్దార్‌నాయక్‌ను కలుసుకుని రాతపూర్వక ఫిర్యాదు చేశారు. అనంతరం వెంకటేశ్వర్లు మాట్లాడుతూ అవ్వారి శ్రీనివాస్ అనే ప్రభుత్వ ఉపాధ్యాయుడు సింగంపల్లి గ్రామంలోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో పనిచేస్తుండగా, గౌరారం పాఠశాలకు డిప్యుటేషన్‌పై వెళ్ళాడని వివరించారు. విద్యార్థుల సంఖ్య బలహీనంగా ఉండడంతో గౌరారం పాఠశాల విద్యార్థులను సమీపంలోని శెట్టిపల్లి గ్రామ ప్రభుత్వ పాఠశాలలో విలీనం చేశారు. దీంతో డిప్యుటిషన్‌పై శెట్టిపల్లికి వెళ్ళిన ఉపాధ్యాయుడు అవ్వారి శ్రీనివాస్ గత కొంతకాలంగా విధుల పట్ల గైర్హాజరవుతూ విద్యార్థులకు తీరని నష్టం చేకూరుస్తున్నాడన్నారు. కాగా గ్రామ ప్రజాప్రతినిధులు రైతు సమన్వయ సమితి మండల కన్వినర్ నిట్టనారాయణ, గ్రామస్థులు పలుమార్లు హెచ్చరించినా అతని ప్రవర్తనలో మార్పు రాలేదని వెంకటేశ్వర్లు ఫిర్యాదు చేశారు. దసరా సెలవులు పూర్తి చేసుకుని సోమవారం పాఠశాలలు పున:ప్రారంభమైన రోజు మొదటిరోజు ఉపాధ్యాయుడు విధులకు రాలేకపోయాడని ఆయన ఫిర్యాదులో పేర్కొనారు. విద్యార్థుల భవిష్యత్తుతో చెలగాటమాడుతున్న ప్రభుత్వ ఉపాధ్యాయుడు అవ్వారి శ్రీనివాస్‌పై తగిన చర్యలు తీసుకోవాలని వెంకటేశ్వర్లు ఎంఈఓ సర్దార్‌నాయక్, స్కూల్ కాంప్లేక్స్ ప్రధానోపాధ్యాయుడు సుదర్శన్‌రెడ్డికి ఫిర్యాదు చేశారు.

## దళిత బంధు వాహనం పంపిణీ


లబ్ధిదారునికి ట్రాక్టర్‌ను అందజేస్తున్న ఎమ్మెల్యే

**జిల్లెడు చౌదరిగూడ, అక్టోబర్ 10,(ప్రభాతవార్త):** జిల్లెడు చౌదరిగూడ మండలంలోని గుర్రంపల్లి గ్రామానికి చెందిన చిల్కమర్రి కృష్ణయ్యకు ధళిత బందు పథకం ద్వార మంజురు అయిన ట్రాక్టర్‌ను ఎమ్మెల్యే అంజయ్యయాదవ్ చేతుల మీదుగ సోమవారం అందజేశాడు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం గ్రామాల్లోని పేద ధళితులకు దళితబంధు ద్వారా అందజేస్తున్న రుణాలను పూర్తి స్థాయిలో సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. ధళితులు పూర్తి స్థాయిలో ఆర్థికంగా ఎదగాలన్నదే ప్రభుత్వ సంకల్పమని తెలిపారు. ఈ కార్యక్రమంలో కో ఆప్షన్ మెంబర్ కొనెరు నర్సింగరావు, నాయకులు రాములు, కొండి యాదయ్య, నర్సింహులు, శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## అయ్యప్పస్వామి దేవాలయాభివృద్ధికి విరాళం


ఆలయ కమిటీ సభ్యులకు విరాళం అందజేస్తున్న లింగం ముదిరాజ్

**శంకర్‌పల్లి, అక్టోబర్ 10, ప్రభాతవార్త :** శంకర్‌పల్లి అయ్యప్పస్వామి దేవాలయ అభివృద్ధికి దాతలు ముందుకు రావాలని శంకర్‌పల్లి మాజీ సర్పంచ్ సాత ఆత్మలింగం తెలిపారు. ఈసందర్భంగా సోమవారం శంకర్‌పల్లి పురపాలక సంఘం పరిధిలోని అయ్యప్ప స్వామి దేవాలయానికి మండల పరిధిలోని మోకిల గ్రామానికి చెందిన టీఆర్ఎస్ సీనియర్ నేత, రైతు సమన్వయ సమితి అధ్యక్షులు లింగంముదిరాజ్ రూ.5లక్షల చెక్కును ఆలయ కమిటీ సభ్యులకు అందజేశారు. అనంతరం ఆలయ కమిటీ లింగం ముదిరాజ్‌ను శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈకార్యక్రమంలో దండు మోహన్, మిర్యాల శ్రీనివాస్, కందూరి చంద్రకుమార్, సుధాకర్, శ్రీనివాస్‌ముదిరాజ్, విశ్వేశ్వర్, నర్సింగ్‌రావు, నరేష్‌ముదిరాజ్ తదితరులు ఉన్నారు.

## నూతన ఆసరా పింఛన్ల పంపిణీ



**చౌడాపూర్ అక్టోబర్10,ప్రభాతవార్త :** తెలంగాణ ప్రభుత్వం నూతనంగా అందిస్తున్న ఆసరా పింఛను డబ్బులను మరియు కార్డులను, మండల కేంద్రం గ్రామపంచాయతీలో చాడాపూర్ సర్పంచ్ రంగారెడ్డి ఎంపిటిసి శంకర్ ఆధ్వర్యంలో లబ్ధిదారులకు పంపిణీ చేశారు. వారు మాట్లాడుతూ... వృద్ధులకు ,దివ్యాంగులకు మరియు ఒంటరి మహిళలకు ప్రభుత్వం అందజేస్తున్న ఆసరా పెన్షన్ లబ్ధిదారులకు కొండంత ఆసరాగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ శివకుమార్, వార్డు మెంబర్లు అశోక్, గౌస్, రాజు, రైతు కమిటీ అధ్యక్షుడు యాదయ్య, ముబిన్ ,మాసయ్య, లబ్ధిదారులు పాల్గొన్నారు.

### పేదవారిని ఆదుకుంటా : డిసిసిబి చైర్మన్ మనోహర్ రెడ్డి

**చౌడాపూర్ అక్టోబర్10,ప్రభాతవార్త :** మండల పరిధిలోని అడవి వెంకటాపూర్ గ్రామపంచాయతీకి చెందిన పన్నిబాబు ఆదివారం రోడ్డు ప్రమాదంలో మృతి చెందింది విషయం తెలుసుకున్న ఉమ్మడి జిల్లా డిసిసిబి చైర్మన్ మనోహర్ రెడ్డి, పేదవారికి అండగా నేనున్నానంటూ బాధితురాలి కుటుంబ సభ్యులను ,పిల్లలను పరామర్శించారు. అంత్యక్రియల నిమిత్తం పదివేల రూపాయలు ఆర్థిక సాయం అందించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ చిన్నమ్మ శ్రీనివాస్, ఎంపిటిసి ఫోరం అధ్యక్షుడు రామ్ లాల్, కో ఆప్షన్ మెంబర్ జుబేర్, మొగులయ్య, డైరెక్టర్ కొండన్న, శీను నాయక్, రాజు నాయక్, పలువురు పాల్గొన్నారు.


ఆర్థిక సాయం అందజేస్తున్న మనోహర్‌రెడ్డి

### అర్హులైన ప్రతి ఒక్కరికి పింఛన్‌లు

**-మీర్జాగూడ సర్పంచ్ బీమయ్య**

**చేవెళ్ల, అక్టోంబరు 10, ప్రభాతవార్త** అర్హులైన ప్రతి ఒక్కరికి ఫించన్‌లను మంజూరు చేస్తున్నామని మీర్జాగూడ సర్పంచ్ బీమయ్య అన్నారు. సోమవారం మీర్జాగూడ గ్రామ పంచాయతీ కార్యాలయంలో అసరా పెన్షన్ లబ్దిదారులకు పెన్షన్ స్మార్ట్ కార్డులను అందజేశారు. ఈ సందర్భంగా మీర్జాగూడ సర్పంచ్ బీమయ్య మాట్లాడుతూ గ్రామాలల్లో పింఛన్‌ల కోసం ఎంత మంది ఎదురు చుస్తున్నారని, పాత వారితో పటు నూతనంగా దరఖాస్తులు చేసుకున్న ప్రతి ఒక్కరికి ప్రభుత్వం పింఛన్‌లను అందిస్తుందన్నారు. తెలంగాణ ప్రభుత్వం పలు సంక్షేమ పథకాలు ప్రవేశ పెట్టి అందరిని దుకుంటున్నారు. రైతులకు రైతు బందుతో ఆదుకుంటున్న ఘనత సిఎం కెసిఆర్‌కు మాత్రమే దక్కిందన్నారు.


పింఛన్‌లను అందజేస్తున్న సర్పంచ్ బీమయ్య

**BEFORE THE DEBTS RECOVERY TRIBUNAL-II AT HYDERABAD**
**(1st Floor, Triveni Complex, Abids, Hyderabad)**
**O.A.No. 510 of 2020**

Between:
**Central Bank of India,**
Secunderabad Branch, Hyderabad
Rep. by its Chief Manager & GPA holder ...**Applicant**
And
**M/s SRI VIGNESHWARA POULTRY FARMS,** Partnership Firm, rep. by its partner Sri. Kandaraboina Upender & Sri. Palanti Chandra Mohan & 2 others ...**Defendants**

**SUMMONS**

To,
**M/s SRI VIGNESHWARA POULTRY FARMS,** Partnership Firm, rep. by its partner Sri. Kandaraboina Upender & Sri. Palanti Chandra Mohan, Regd. Office Sy.No.176 & 177 Pomala Palli Sivaru, Kondareddypally, Grampanchayat, Keshampet. R.R.Dist. **(Defendant No.1)**
**2. Sri. Kandaraboina Upender** S/o Sri. K. Malsooru, 10-11/5/1, Plot No.10, Opp. Sri Laxmi Narasimha Swamy Temple land, Sun City, Hydershakote, Hyderabad 500091 and also at C/o Trilok Kumar Hono.26-35. **(Defendant No.2)**
Application for grant of Recovery Certificate for **Rs.1,43,84,022=00** together with current and future interest has been filed by the Applicant u/s 19 of RDB Act, 1993 against you and the O.A. is **posted to 17.10.22** for your appearance. Therefore, you are hereby summoned to appear either in person or through your pleader, with your defence, if any at 10.30 a.m., on the above said date before the above mentioned Tribunal, failing which the matter will be heard and determined exparte.
(By orders of the Registrar, DRT 2, Hyderabad)
**Sd/- K.V. NAGESWARA RAO**
**ADVOCATE**

## ఘనంగా మిలాద్ ఉన్ నబీ వేడుకలు


మిలాద్ ఉన్ నబీ వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే అంజయ్యయాదవ్

**కొత్తూర్, అక్టోబర్ 10, ప్రభాతవార్త :** మహ్మద్ ప్రవక్త జన్మదిన సందర్భంగా జరుపుకునే మిలాద్ ఉన్ నబి వేడుకల్లో భాగంగా కొత్తూర్ మండలంలోని ఇన్ముల్‌నర్వ గ్రామం జహంగీర్ పీర్ దర్గా వరకు నిర్వహించిన ర్యాలీలో ఎమ్మెల్యే అంజయ్యయాదవ్ పాల్గొన్నారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.... విశ్వాసం, ప్రేమాభిమానాలతో మెలగడంతో పాటు తోటి వారి ఆకలి-బాధలు, కష్టసుఖాలు తెలుసుకుని వారికి చేతనైనంతవరకు సమాయపడటమే ఇస్లాం మత ముఖ్యఉద్దేశ్యమన్నారు. మహ్మద్ ప్రవక్త ప్రజల శ్రేయస్సు కాంక్షించిన మహనీయుడన్నారు. ప్రవక్త జన్మదినం ఘనంగా జరుపుకోవడం హర్షనీయమని, ఆయన చూపిన బాటలో పయనిస్తూ కుల, మత బేధాలు లేకుండా ప్రతి ఒక్కరు సోదరభావంతో కలిసిమెలిసి జీవించాలన్నారు. ఈకార్యక్రమంలో కొత్తూర్ మున్సిపల్ చైర్‌పర్సన్ లావణ్య దేవేందర్, సర్పంచ్ అజయ్‌నాయక్, మున్సిపల్ కౌన్సిలర్ కోస్గి శ్రీనివాస్, మాజీ సర్పంచ్ మిట్టునాయక్, గోపాల్‌నాయక్, శోభాలింగంనాయక్, రషీద్, ముస్లిం మత పెద్దలు, యువకులు, గ్రామస్థులు తదితరులు ఉన్నారు.

## నంది వనపర్తిలో విద్యార్థులకు యూనిఫామ్ పంపిణీ


విద్యార్థులకు యూనిఫామ్ పంపిణీ చేస్తున్న సర్పంచ్ ఉదయశ్రీ, ప్రధానోపాధ్యాయుడు

**యాచారం, అక్టోబర్ 10 ప్రభాతవార్త** మండల పరిధిలోని నంది వనపర్తి ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు సోమవారం గ్రామ సర్పంచ్ కంబాలపల్లి ఉదయశ్రీ రవీందర్, ప్రధానోపాధ్యాయుడు కిషన్ ఉచిత యూనిఫామ్‌ను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ ఉదయశ్రీ రవీందర్ మాట్లాడుతూ విద్యార్థులు క్రమశిక్షణతో విద్యనభ్యసించి ఉత్తమ ఫలితాలు సాధించాలన్నారు. గ్రామీణ ప్రాంత విద్యార్థులు మట్టిలో మాణిక్యాలని, వారిలో ఉన్న నైపుణ్యం, ప్రతిభను ఉపాధ్యాయులు వెలికితీయాలన్నారు. ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులకు బహుమతులు తప్పకుండా అందజేస్తామన్నారు. కార్యక్రమంలో ఉపసర్పంచ్ గోవర్ధన్‌రెడ్డి, వార్డు సభ్యులు అనిత, ఉమారాణి, రాధిక, సుధాకర్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

### కాముని చెరువు అలుగును సందర్శించిన సర్పంచ్, వార్డు సభ్యులు


కాముని చెరువు అలుగును సందర్శించిన సర్పంచ్, వార్డు సభ్యులు

**యాచారం, అక్టోబర్ 10 ప్రభాతవార్త** మండల పరిధిలోని నంది వనపర్తి కాముని చెరువును సోమవారం గ్రామ సర్పంచ్ కంబాలపల్లి ఉదయశ్రీ, వార్డు సభ్యులు అనిత, రాధిక, ఉమారాణితో కలిసి పర్యటించి కాసేపు సరదాగా గడిపారు. ఈ సందర్భంగా సర్పంచ్ ఉదయశ్రీ మాట్లాడుతూ ఎన్నో సంవత్సరాల తరువాత అలుగు పారుతుందని, దీంతో రైతుల కళ్లల్లో ఆనందం వెలుగుతుందన్నారు. గతంలో నీరు లేక ఎంతో మంది రైతులు బోర్లు వేసి ఆర్థికంగా నష్టపోయారన్నారు. ఇప్పుడు ఆ పరిస్థితి లేదని సంతోషం వ్యక్తం చేశారు.

## మృతురాలి కుటుంబానికి ఆర్థిక సాయం

**తలకొండపల్లి అక్టోబర్10,ప్రభాతవార్త :** తలకొండపల్లి మండల కేంద్రానికి చెందిన బండి మల్లమ్మ అనారోగ్యంతో చనిపోవడంతో సర్పంచ్ లలిత జ్యోతయ్య ద్వారా తెలుసుకున్న జడ్పిటిసి ఉప్పల వెంకటేష్ మృతురాలి కుటుంబానికి ప్రగాఢ సంతాపాన్ని తెలియజేస్తూ తన ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ ద్వారా 3వేల రూపాయలను అందజేశారు. ఈ కార్యక్రమంలో సింగిల్ విండో డైరెక్టర్స్ శేఖర్ యాదవ్, పొతిగంటి యాదయ్య, వార్డు మెంబర్స్ నూకం కోటీశ్వర్ ముదిరాజ్, దశరథం, డాక్టర్ రమేష్, మల్లేష్, వెంకటేష్ యాదవ్, యాదయ్య, తదితరులు పాల్గొన్నార

## తాడిపర్తిలో బాధిత కుటుంబానికి ఆర్థిక సహాయం


బాధిత కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేస్తున్న వెంకటరెడ్డి

**యాచారం, అక్టోబర్ 10 ప్రభాతవార్త** మండల పరిధిలోని తాడిపర్తి అనుబంధ గ్రామమైన గొల్లగూడెం ఎర్రగుంటలో మృతి చెందిన చిన్నారుల కుటుంబాలకు వెంకటరెడ్డి సోమవారం రూ. 10 వేలు ఆర్థిక సహాయం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భాధిత కుటుంబాలను ఆదుకునేందుకు దాతలు ముందుకు రావలని కోరారు. ఒకే కుటుంబానికి చెందిన చిన్న పిల్లలు ప్రమాదవశాత్తు చెరువులో పడి మృతి చెందడం భాదాకరమైన విషయమని తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ దోస రమేష్, కాంగ్రెస్ నాయకులు ఆర్. వెంకటేష్, చీర శేఖర్, విక్రమ్ తదితరులు పాల్గొన్నారు.

## మృతుల కుటుంబాలకు అండగా ఉంటాం

**- మాజీ ఎమ్మెల్యే ప్రతాప్‌రెడ్డి**

**షాద్‌నగర్, అక్టోంబర్ 10, (ప్రభాతవార్త) :** గత నెల సోలీపూర్‌కు చెందిన ముగ్గురు చిన్నారులు మృత్యువాత పడటం చాలా బాధకరమైన విషయమైని, వారిని కన్న తల్లిదండ్రుల కడుపు కోత తీర్చలేనిదని షాద్‌నగర్ మాజీ ఎమ్మెల్యే చౌలపల్లి ప్రతాప్‌రెడ్డి అన్నారు. సోలీపూర్ ఘటనలో మృతి చెందిన చిన్నారులు అక్షిత్‌గౌడ్, ఫరీద్, సాహెబ్‌ల కుటుంబ సభ్యులను సోమవారం షాద్‌నగర్ మాజీ ఎమ్మెల్యే ప్రతాప్‌రెడ్డి పరామర్శించారు. ఈ సందర్భంగా వారి కుటుంబ సభ్యులకు ఒక్కొ కుటుంబానికి రూ.10వేల చొప్పున ఆర్థిక సహాయం అందజేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ... కన్న కడుపు కోతను ఎవరు తీర్చలేరని, ఎంతో ఘోరం జరిగిపోయిందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. బాధిత కుటుంబానికి అండగా ఉంటానని వారికి ఆయన హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ వెంకటేష్‌గౌడ్, ఆంజనేయులుగౌడ్, గ్రామస్థులు సింగపాగ జంగయ్య, శివరాములు, అనిల్‌కుమార్, వివేక్‌రెడ్డి ఉన్నారు.


బాధిత కుటుంబ సభ్యులకు ఆర్థిక సహాయం అందజేస్తున్న మాజీ ఎమ్మెల్యే ప్రతాప్‌రెడ్డి.

## గోవిందరావుపేటలో ఘనంగా శ్రీ చౌడేశ్వరీ మాతా అఖండ జ్యోతీ మహోత్సవం



అమ్మవారి ఆలయ ప్రాంగనంలో సర్పంచు తదితరులు

**యాలాల అక్టోబరు 10,ప్రభాతవార్త :** యాలాల గ్రామ పంచాయతీ అనుబంధ గ్రామమైన గోవింద రావు పేటలో శ్రీ చౌడేశ్వరీ మాతా మందిరంలో శ్రీ చౌడేశ్వరీ తోగుట వీర్ క్షత్రియ సేవా సంఘం,దేవస్థాన కమిటీ అధ్యక్షులు సంకారం లాలు ఆద్వర్యంలో సోమవారం అమ్మవారి అఖండ జ్యోతీ మహోత్సవంఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో భాగంగా ఆలయ కమిటీ,నిర్వాహకులు, గ్రామ ప్రజలు,భక్తులు ఆట పాటలు,భజనలు.కీర్తనలతో అమ్మవారి అఖండ జ్యోతులతో ఆలయానికి ఊరేంగింపుగా చేరుకొని జ్యోతులు సమర్పించారు.ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు.కార్యక్రమంలో గ్రామ సర్పంచు సిద్రాల సులోచన శ్రీనివాస్‌లు పాల్గొని జ్యోతులను పాలతో ఆర్పే కార్యక్రమాన్ని నిర్వహించి ప్రత్యేక పూజలు చేశారు.ఆలయ అభివృద్ధికి తమ వంతు కృషి చేస్తామని సులోచనాశ్రీనిఆస్ దంపతులు హామీ ఇచ్చారు.ఎమ్మెల్సీ,జడ్పీ చైర్‌పర్సన్‌ల సహాయ సహకారాలతో కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి కృషి చేస్తామని హామీ చ్చారు.ఆలయకిమిటీ అధ్యక్షులు,నిర్వాహకులు సర్పంచు సిద్రాల సులోచన దంపతులను శాలువా,పూలదండలతో సన్మానించారు.ఈ కార్యక్రమంలో ఉప సర్పంచు గొల్ల శ్రీనివాస్,గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు సౌకర్యంలేక తండా వాసులు తీవ్ర ఇబ్బందులు

-రోడ్డు మరమ్మతులు చేయాలి సర్పంచ్ బద్దెనాయక్



మాట్లాడుతున్న సర్పంచ్ బద్దెనాయక్.

**బొంరాస్‌పేట్,అక్టోబర్10,ప్రభాతవార్త ః** గత వారం రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలకు బొంరాస్‌పేట్ మండలం రేగడిమైలారం నుండి వెళ్ళే మూడుమామిళ్ళతాండ,దీప్లానాయక్‌తాండ,బీక్యానాయక్‌తాండలకు వెళ్ళె రహదారి వర్షానికిపూర్తిగా కోతకు గురికావడంతో తాండలకు వెళ్ళడానికి రోడ్డు సౌకర్యం లేకపోవడంతో ప్రజలు రాకపోకలకు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని సర్పంచ్ బద్దెనాయక్ తెలిపారు.రేగడిమైలారం నుండి తాండలకు వెళ్ళె రోడ్డు మొత్తం భారీ గంతలు ఏర్పాడ్డాయని అయన తెలిపారు.అత్యవసర సమయంలో,నిత్యవసరాల కోసం వెళ్ళెందుకు వీలులేకుండా అయిపోయిందని అన్నారు.కావున స్థానిక ప్రజాప్రతినిధులు చొరవ తీసుకొని తాత్కలికంగా మట్టి రోడ్డు పనులను నిర్వహించి రోడ్డును మరమత్తులు చేమలని అయన కోరారు.ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ చందర్ నాయక్,వార్డు సభ్యులు జయరాం,చందర్‌నాయక్, పులేసింగ్,సుబ్బయ్య తదితరులు పాల్గోన్నారు.

## ములాయం సింగ్ యాదవ్ మృతి దేశానికి తీరని లోటు

-యాదవ సంఘం నాయకుల సంతాపం



ములాయంసింగ్ యాదవ్ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న యాదవ్ సంఘం నాయకులు

**కొడంగల్,అక్టోబర్ 10ప్రభాతవార్త** ఉత్తరప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి,కేంద్ర రక్షణశాఖ మాజీ మంత్రి ములాయంసింగ్‌యాదవ్ మృతి దేశానికి తీరని లోటని కొడంగల్ తాలూకా యాదవ సంఘం ప్రధాన కార్యదర్శి ఏవీ.ఆనంద్‌యాదవ్,దౌల్తాబాద్ ఎంపీపీ పటేల్ విజయ్‌కుమార్‌యాదవ్,తాలూకా యాదవ్ సంఘం అద్యక్షులు మన్నె బస్వరాజ్‌యాదవ్‌లు అన్నారు.సోమవారం కొడంగల్ నియోజకవర్గ కేంద్రంలో ములాయంసింగ్ యాదవ్ మృతి పట్ల సంతాపం వ్యక్తం చేస్తు ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... సోషలిస్టు సిద్దాంతాలతో రాజకీయాల్లోకి వచ్చిన ములాయంసింగ్‌యాదవ్ యూపి రాష్ట్రానికి 3 సార్లు ముఖ్యమంత్రికిగా కేంద్రంలో రక్షణశాఖ మంత్రిగా 10 సార్లు ఎమ్మెల్యేగా,ఏడు సార్లు ఎంపీగా దేశానికి ఎనలేని సేవలు అందించారని ఆయన సేవలను కొనియాడారు.ఈ సందర్భంగా యాదవ సంఘం నాయకులు నరసింహ యాదవ్, చెన్నప్పయాదవ్,శంకరయ్యయాదవ్,వేణుగోపాల్‌యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధ్యాయ ఎమ్మెల్సీగా మాణిక్‌రెడ్డిని గెలిపించండి

-యుటీఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి బందెప్ప

**బొంరాస్‌పేట్,అక్టోబర్10,ప్రభాతవార్త ః** మహబూబ్‌నగర్-రంగారెడ్డి-హైదరాబాద్ నియోజకవర్గ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అభ్యర్థి మాణిక్‌రెడ్డిని వచ్చే ఎన్నికల్లో గెలిపించుకుందామని దుద్యాల్ మండలంలోని ఉన్నత పాఠశాలలో ఓటరు నమోదుసమావేశం సందర్భంగా వికారాబాద్ జిల్లా యుటీఎఫ్ ప్రధానకార్యదర్శి బందెప్ప అన్నారు. ఉద్యమనేత,విద్యారంగ సంక్షేమం కోసం నిరంతరం కృషి చేస్తున్న మాణిక్‌రెడ్డిని గెలుపించుకుందాం అన్నారు. కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన నూతనవిద్యావిధానం ప్రైవేటీకరణకు అనుకూలంగా ఉందని ఆరోపించారు.నూతన పెన్షన్ విధానం వల్ల ఉద్యోగ ఉపాధ్యాయులసామాజిక భద్రత ప్రశ్నార్థకంగా మారుతుందని అన్నారు.రాష్ట్రవ్యాప్తంగా గత 17సంవత్సరాల నుండి పర్యవేక్షణాధికారులపోస్టుల నియామకం జరగలేదని,గత 7సంవత్సరాలుగా ఉపాధ్యాయులకు ప్రమోషన్లు,బదిలీలు కల్పించలేదని అన్నారు.-దుద్యాల్‌లో విద్యారంగా కార్యకలాపాల నిర్వహణకు చర్యలు తీసుకోవాలి ః ప్రభుత్వం నూతనంగా ఏర్పాటు చేసిన దుద్యాల్ మండలంలో మండల విద్యాధికారి కార్యలయంను ప్రారంభించిన ప్రభుత్వం ఇక్కడ విద్యారంగ కార్యలాపాల నిర్వహణను వెంటనే ప్రారంభించాలని అయన అన్నారు.టీఎస్ యుటీఎఫ్ ఆధ్వర్యంలో సిఆర్‌పి శశిధర్‌కు వినతిపత్రంను అందించారు.ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి మల్లేష్,మండల అధ్యక్షులు రాజశేఖర్,ప్రధానకార్యదర్శి గౌరారం గోపాల్, ఉపాధ్యాయులు పాల్గోన్నారు.



ఓటరు నమోదు నిర్వహిస్తున్న యుటీఎఫ్ నాయకులు.

# వీఆర్‌ఎల సమస్యలు పరిష్కరించే దాకా సమ్మె కొనసాగిస్తాం



తహశీల్దార్ కార్యాలయం ముందు సమ్మెలో పాల్గొన్న వీఆర్ఏలు



కోట్‌పల్లి మండల కేంద్రంలో తహశీల్దార్ కార్యాలయంకు తాళం వేసి నిరవధిక సమ్మె చేస్తున్న వీఆర్‌ఏలు

**కొడంగల్‌లో**

**కొడంగల్,అక్టోబర్ 10ప్రభాతవార్త :** సమస్యల పరిష్కారం వీఆర్‌ఏలు చేపట్టిన నిరవధిక సమ్మె 78వ రోజుకు చేరుకుంది.నిరవధిక సమ్మెలో భాగంగా సోమవారం స్థానిక తహశీల్దార్ కార్యాలయ గేట్‌కు వీఆర్‌ఏలు తాళం వేసి ఆందోళన చేపట్టారు.ఈ సందర్భంగా వీఆర్‌ఏల జేఏసీ జిల్లా కోచైర్మేన్ టీ.గోపాల్,సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు బుస్స చంద్రయ్యలు మాట్లాడుతూ.. గత 78 రోజులుగా వీఆర్‌ఏలు సమ్మె చేపడుతున్నా ప్రభుత్వానికి చీమకుట్టినట్లు లేకపోవడం విడ్డూరంగా ఉందన్నారు.చాలీచాలని వేతనాలతో విధులు నిర్వహిస్తున్న తమ న్యాయమైన డిమాండ్‌లను పరిష్కరించే వరకు నిరవధిక సమ్మె కొనసాగిస్తామని పేర్కొన్నారు.కాగా వీఆర్‌ఏలు చేపట్టిన ఆందోళన విషయం తెలుసుకున్న ఎస్సై రవిగౌడ్ పోలీసు సిబ్బందితో అక్కడికి చేరుకొని వారిని అరెస్టు చేసి పోలీస్‌స్టేషన్‌కు తరలించారు.కార్యక్రమంలో వీఆర్‌ఏల సంఘం ఉపాద్యక్షులు బాబుమోహన్, ప్రవీణ్, సంధ్యారాణీ,లలిత,వెంకటయ్య, మోహన్ పాల్గొన్నారు.

**బొంరాస్‌పేట్ మండలంలో**

**బొంరాస్‌పేట్,అక్టోబర్10,ప్రభాతవార్త ః** తెలంగాణ రాష్ట్ర విఆర్ఏల సంఘం పిలుపుమేరకు బొంరాస్‌పేట్ మండల సోమవారం నాడు తహసీల్ధార్ కార్యలయంకు తాళంవేసి నిరసన నిర్వహించారు.తాళంవేసిన విషయం తెలుసుకున్న తహసీల్ధార్ తమ విధులకు ఆటంకం కల్గిస్తున్నరని స్థానిక పోలీస్‌లకు కంప్లెయింటు చేయడంతో పోలీసులు నిరసన చేస్తున్న విఆర్ఏలను పోలీస్‌స్టేసన్‌కు తరలించారు.అందుకు అగ్రహించిన విఆర్ఏలు స్టేషన్‌ముందు ధర్నా నిర్వహించారు.సోమవారంతో 77వ రోజుకు చేరిన విఆర్ఏల రిలే నిరహర దీక్షలు.విఆర్ఏలకు ప్రభుత్వం ఇచ్చిన హమీ ప్రకారం పే స్కేల్‌ను వెంటనే మంజూరు చేయాలన్నారు.సీనియార్టిని బట్టి పదోన్నతులు కల్పించి తమ న్యాయపరమైన డిమాండ్లను వెంటనే పరిస్కరించాలని వారు కోరారు.ఈ కార్యక్రమంలో విఆర్ఏ సంఘం నాయకులు వెంకట్‌రాములు, మోహన్,రాములు, రాజ్‌కుమార్,కిష్టప్ప,రాఘు, భీములు, భాగ్యమ్మ,నర్సమ్మ,బాలమణి,సుశీల తదితరులు పాల్గోన్నారు.

**కోట్‌పల్లి మండలంలో**

**కోట్‌పల్లి, అక్టోబర్ 10 ప్రభాతవార్త;** రాష్ట్రవ్యాప్తంగా ఈరోజుకు గత 78 రోజులుగా వీఆర్‌ఏలు నిరవధిక సమ్మె చేస్తున్న తెలంగాణ ప్రభుత్వం వీఆర్‌ఏ లకు ఇచ్చిన హామీల ు అమలు చేయకుండా నిర్లక్ష్యం వహిస్తూందని వికారాబాద్ జిల్లా వీఆర్‌ఏ జెఏసీ జిల్లా కన్వీనర్ బాలరాజ్ అన్నారు.సోమవారం నాడు కోట్‌పల్లి మండల కేంద్రంలో తెలంగాణ ప్రభుత్వ నిర్లక్ష్య వైఖరికి నిరసిస్తూ రాష్ట్ర జేఏసీ పిలుపుమేరకు మండలంలో తహశీల్దార్ కార్యాలయంకు లాక్ చేసి దిగ్బంధం చేశారు, ఈసందర్భంగా అయన మాట్లాడుతూ. తెలంగాణ ప్రభుత్వం మొండి వైఖ్యరి విడి వీఆర్‌ఏల సమస్యలను పరిష్కరించాలన్నారు. ఈకార్యక్రమంలో మండల వీఆర్‌ఏలు అనంతయ్య,యాదగిరి,బాలయ్య,రామయ్య,ఎండి ఖాలీం ,రాములు,జయమ్మ,లక్ష్మి, తదితరులు పాల్గొన్నారు

**పెద్దేముల్ మండలంలో**

**పెద్దేముల్, అక్టోబరు 10, ప్రభాతవార్త:** విఆర్ఏల న్యాయమైన డిమాండ్లను ప్రభుత్వం పరిష్కరించే వరకు తమ పోరాటాన్ని కొనసాగిస్తామని జిల్లా జేఏసి కో కన్వీనర్ జనార్ధన్ హెచ్చరించారు. రాష్ట్ర విఆర్ఏల జేఏసి పిలుపు మేరకు సోమవారం పెద్దేముల్ మండల కేంద్రంలోని తహసిల్దార్ కార్యాలయాన్ని విఆర్ఏలు దిగ్బందం చేశారు. ఈ సందర్భంగా జనార్ధన్ మాట్లాడుతూ గత 78 రోజులుగా విఆర్ఏలు నిరవధిక సమ్మె చేపట్టిన ప్రభుత్వం నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తుందని ఆరోపించారు. అసెంబ్లి సాక్షిగా ముఖ్య మంత్రి ప్రకటించిన విఆర్ఏల న్యాయమైన డిమాండ్లను వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. పేస్కేలు విధానాన్ని అమలు చేసి వారసత్వ ఉద్యోగాలు ప్రకటించే వరకు నిరవధిక సమ్మెను కొనసాగిస్తామని స్పష్టంచేశారు. ఈ కార్యక్రమంలో మండల విఆర్ఏల సంఘం అధ్యక్షుడు రమేష్, ఉపాధ్యాక్షులు వెంకటయ్య, కార్యదర్శి శ్రీనివాస్, సహ కార్యదర్శి సమీర్, విఆర్ఏలు బాలయ్య, నర్సిములు, అంజిలయ్య, అనిత, రాధ తదితరులు పాల్గొన్నారు.

**దోమ మండలంలో**

**దోమ.అక్టోబర్ 10 ప్రభాతవార్త :** ప్రభుత్వం విఆర్ఏల సమస్యలను పరిష్కరించకుంటే ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తామని దోమ మండల విఆర్ఏలు డిమాండ్ చేశారు. విఆర్ఏలు చేస్తున్న నిరవదిక సమ్మెలోబాగంగ సోమవారం దోమ మండల కేంద్రంలోని తహసిల్దార్ కార్యాలయాన్ని



తహసిల్దార్ కార్యాలయాన్ని దిగ్బందం చేసిన విఆర్ఏలు



తహసీల్దార్ కార్యాలయం ముందు విఆర్ఏలు

దిగ్బందం చేశారు.ఈ సందర్బముగ మండల విఆర్ఏల సంఘం అద్యక్షులు మాట్లాడుతూ భూపతి శ్రీనివాస్ మాట్లాడుతూ...జులై 25.2022 నుండి రాష్ట్రవ్యాప్తంగా విఆర్ఏలు నిరవదిక సమ్మె చేస్తున్నప్పటికి ప్రభుత్వంలో ఎలాంటిచలనం లేదని విమర్శించారు.ముఖ్యమంత్రి కేసిఆర్ అసెంబ్లిలో ప్రకటించిన విదంగా విఆర్ఏలకు వెంటనేపేస్కేలు జివోను అమలు చెయ్యాలని తెలిపారు.ఈ కార్యక్రమములో విఆర్ఏల సంఘం ఉపాద్యక్షులు అక్కలి వెంకటేశ్,విఆర్ఏలు చంద్రశేఖర్, మహేందర్,సందీప్,యాదయ్య,ముక్కునర్సిములు,తదితరులు పాల్గోన్నారు.

# సర్పంచ్ ఎన్నికలను తలపించిన అంబేద్కర్ యూత్ ఎన్నికలు

-భారీ మేజారిటితో గెలిచిన కంజర్ల శేఖర్

**మొయినాబాద్, అక్టోబర్ 10, ప్రభాతవార్త :** మండలంలోని హిమాయత్‌నగర్ గ్రామంలో ఎన్నో సంవత్సరాల తరబడి డా.అంబేద్కర్ యూత్ ఎన్నికలు నిర్వహించడం జరుగుతుంది, ప్రతి రెండు సంవత్సరాలకు ఒక్కసారి నిర్వహించే అంబేద్కర్ యూత్ ఎన్నికలు సర్పంచ్ ఎన్నికలను తలపిస్తున్నాయి, సెప్టెంబర్ నెలలో నామినేషన్ల ప్రక్రియ ప్రారంభించి, గుర్తులు పోందిన వెంటనే ప్రచారానికి సమయాన్ని తీసుకోని, అంబేద్కర్‌యూత్ సీనియర్ నాయకులు శాబాద్ నర్సింగ్ రావు మరియు వారి బృందం ఎన్నికలను నిర్వహించారు, అక్టోబర్ లో నిర్వహించిన అంబేద్కర్ ఎన్నికల్లో బరిలో కంజెర్ల శేఖర్ మరియు కట్టమీది శ్రీను, కుషంగల్ల నవీన్ ఎన్నికల్లో ఉండగా ఒక్కరు విద్రా కావడంతో శేఖర్ మరియు, శ్రీను ఎన్నికల్లో నిలబడ్డారు, కట్టమీది శ్రీను పై భారీ మోజార్టీతో 274 ఓట్లతో కంజర్ల శేఖర్ ఘనవిజయం సాధించారు, అద్యక్ష ఎన్నికలతో పాటు పూర్తి కమిటిని గత అంబేద్కర్ సంఘం పెద్దలు, పూర్తి కమిటిని నియమించారు, వైస్ ప్రెసిడెంట్ శాబాద్ సంధీప్, సెక్రెటరి శాబాద్ శాంతి కుమార్, జాయింట్ సెక్రెటరి కంజర్ల రోహిత్, ట్రెజరర్ శాబాద్ మధు, జాయింట్ ట్రెజరర్ పూడురు అన్‌షుల్, క్రీడా అధికారి కంజర్ల ప్రమోద్, జాయింట్ క్రీడా అధికారి గునుగూర్తి అరుణ్ కుమార్, ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు, ఈ సందర్భంగా కంజర్ల శేఖర్ మాట్లాడుతూ హిమాయత్‌నగర్ అంబేద్కర్ ఎన్నికలను ప్రారంభించిన నాటి నుండి నేటి వరకు ఏవరు ఉహించని మోజార్టీతో నన్ను గెలిపించిన అంబేద్కర్ సంఘం నాయకులకు, యువకులకు ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలిపారు, అనంతరం ఈసీ మెంబర్లు 9 మందికి నూతన అద్యక్షుడు శేఖర్ ప్రశాంతంగా ఎన్నికలను నిర్వహించినందుకు గాను సన్మానం చేశారు, అదేవిధంగా మాజి అంబేద్కర్ కమిటికి మరియు గ్రామ పంచాయితీ సర్పంచ్, వార్డు మెంబర్లకు సన్మా



నించారు, అనంతరం ఆయన మాట్లాడుతూ నా పై నమ్మకం ఉంచి భారి మోజార్టీతో గెలిపించన వారి యొక్క నమ్మకాన్ని వృదాచేయకుండా డా.బీఆర్ అంబేద్కర్ గారి యొక్క సంకల్పాన్ని, భావజాలన్ని, ప్రతి యోక్క యువతి, యువకుల్లో పెంపెందించడానికి కృషిచేస్తానన్నారు, ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ఎస్సి సెల్ ఉపాద్యాక్షుడు శాబాద్ దర్శన్ హాజరయ్యారు, ఆయన మాట్లాడుతూ మొయినాబాద్ మండలంలో హిమయత్‌నగర్ గ్రామ అంబేద్కర్ ఎన్నికలు ప్రతి ఒక్కరిని ఆచర్యానికి గురిచేస్తున్నాయన్నారు, మండలంలో ప్రతి గ్రామం కూడ ఇంత పెద్ద ఎత్తున అంబేద్కర్ బావజాలం, సిద్దాంతల కోసం పనిచేయాలని కోరారు,కార్యక్రమంలో సర్పంచ్ మంజుల రవియాదవ్, ఉప్ప సర్పంచ్ శ్యామ్ రావు, మాజి ఉప్పసర్పంచ్ పైలి శ్రీనివాస్, వార్డు మెంబరు కట్టమీది ప్రకాష్, శాబాద్ అర్జున్, కంజర్ల శేఖర్, మాజి అద్యక్షులు రెడ్డిపల్లి సుమన్, శాబాద్ దర్శన్ మాజి అద్యక్షులు, శాబాద్ రజేందర్, కట్టమీది రవికుమార్, మైనార్టీ యూత్ అద్యక్షులు రజా క్, శాంతి యువజన సంఘం అద్యక్షులు మల్లేష్ యాదవ్, సేవాలాల్ యూత్ అద్య క్షులు లక్ష్మణ్ మరియు హిమయత్‌నగర్ అంబేద్కర్ యువకులు పెద్ద ఎత్తున పాల్గోన్నారు,

# కుక్కలున్నాయి...పిక్కలు జాగ్రత్త

-నందిగామలో గ్రామ సింహాల స్వైర విహారం



నందిగామ హైస్కూల్‌కు వెళ్లే ప్రధాన ముఖ్యకూడలి వద్ద తిష్టి వేసిన గ్రామ సింహాలు

**నందిగామ అక్టోబర్ 10,ప్రభాతవార్త :** మండల కేంద్రమైన నందిగామలో గ్రామిసంహాలు ప్రజలను వణుకు పుట్టిస్తున్నాయి.గ్రామంలోని ప్రధాన కాలనీలలో ఎక్కడ పడితే అక్కడ గుంపులు గుంపులుగా సంచరిస్తున్నాయి.చిన్న పిల్లలు మల మూత్రాలకు బయటకు వెళ్లాలంటేనే తల్లిదండ్రులు తీవ్ర భయాందోళనకు గురవుతున్నారు.చికెన్,మటన్,షాపుల వద్ద పుష్టిగా ఆహారం దొరకడంతో ఎక్కడ పడితే అక్కడ స్వైరవిహారం చేస్తున్నాయి.ఇది వరకు ఈ కుక్కల భారిన పడి గాయపడిన వారు లేకపోలేదని ప్రజలు ఆరోపిస్తున్నారు. పాఠశాలకు వెళ్లే అతి ప్రధాన ముఖ్యకూడలిలో తిష్టివేయడంతో ఎప్పుడు ఏ ప్రమాదం జరుగుతుందోనని తల్లిదండ్రులు అనుక్షణం భయంతో వణుకుతున్నారు.ముఖ్యమైన పనుల మీద వెళ్లే వారు ప్రాణాలను బిగ పట్టుకొని వెళ్లాసి వస్తుందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.సంబంధిత శాఖ అధికారులు కుక్కల భారి నుండి వాటి భయం నుండి కాపాడాలని ప్రజలు కొరుతున్నారు.

## టీఎస్ఐఐసీ చైర్మన్ బాలమల్లును కలిసి శుభాకాంక్షలు తెలిపిన వడ్ల నందు



బాలమల్లును కలిసి శుభాకాంక్షలు తెలుపుతున్న బీఆర్ఎస్ యువనాయకులు వడ్ల నందు

**వికారాబాద్, అక్టోబర్ 10, ప్రభాతవార్త:** టీఎస్ఐఐసీ చైర్మన్ గా వరుసగా మూడోసారి నియమితులైన గ్యాదరి బాలమల్లుని సోమవారం నగరంలోని టీఎస్ఐఐసీ కార్యాలయంలో వికారాబాద్ బీఆర్ఎస్ యువ నాయకుడు వడ్ల నందు మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఆయన తోపాటు దారూర్ వైస్ ఎంపీపీ విజయ్‌కుమార్, కొండాపూర్ కలాన్ సర్పంచ్ పరమేష్, నాయకులు రాంరెడ్డి, పరుశురామ్ తదితరులు ఉన్నారు.

# మన ఊరు-మన బడి పనుల్లో నాణ్యత కొరవడితే చర్యలు

-రాస్నం జడ్పీహెచ్ఎస్ పాఠశాల తనిఖీలో డిఇఓ రేణుక దేవి హెచ్చరిక

**యాలాల,అక్టోబరు 10,ప్రభాతవార్త :** మన ఊరు -మన బడి కార్యక్రమంలో భాగంగా చేపట్టే పనుల్లో నాణ్యత లోపిస్తే సహించేది లేదని జిల్లా విద్యాధికారి రేణుకదేవి హెచ్చరించారు.సోమవారం యాలాల మండలంలోని రాస్నం గ్రామ ప్రాథమిక,ఉన్నత పాఠశాలలను ఆమె తనిఖీ చేశారు. మన ఊరు మన బడిలోభాగంగా కొనసాగుతున్న మరమత్తు పనులు నాణ్యతతో చేయాలని సూచించారు.పనులను పరిశీలించిన ఆమె పనులపై కాంట్రాక్టర్, ఎఇ, ఎంఇఒలకు పలు సూచనలు సలహాలు ఇచ్చారు.అనంతరం ఆమె విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందివ్వాలని టీచర్లను ఆదేశించారు.తరగతి గదులను, మధ్యాహ్న బోజన పథకాన్ని,రికార్డులను పరిశీలించారు.పిల్లలకు నాణ్యమైన బోజనాన్ని అందివ్వాలని సూచించారు.ఉన్నత పాఠశాల ఆవరణలోని పచ్చదనాన్ని, వాతావరణాన్ని చూసి మెచ్చుకొని అభినందించారు.పదిలో నూటికి నూరు శాతం ఫలితాలు రావడంపై ఆమె ఉపాధ్యాయ బృందాన్ని అభినందించారు.రాస్నం పాఠశాలకు క్రీఢా మైదానంఏర్పాటుపై డిఇఒ దృష్టికి తీసుకెళ్లగా రెవెన్యూ అధికారుల దృష్టికి తీసు



రాస్నం పాఠశాలలో ఉపాధ్యాయులతో మాట్లాడుతున్న డిఇఒ

కెళ్లి స్థలం ఏర్పాటు చేసుకోవాలని సలహా ఇచ్చారు.మరింత మెరుగైన ఫలితాల సాధన కోసంకృషి చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి సుధాకర్‌రెడ్డి,హెచ్ఎలు గాజుల వీరేశం,తమ్మలి శ్రీనివాస్,ఉపాధ్యాయ బందం ఉన్నారు.

# బహుజన సాహిత్య అకాడమీ ఉత్తమ సర్పంచ్ అవార్డుకు సిద్ధులు ఎంపిక



సర్పంచ్ సిద్ధులుకు ధ్రువపత్రాన్ని అందజేస్తున్న దృశ్యం

**శంషాబాద్ అక్టోబర్10,ప్రభాతవార్త :** శంషాబాద్ మండలం నర్కుడ గ్రామ పంచాయతీ సర్పంచ్ సునిగంటి సిద్దులు బహుజన సాహిత్య అకాడమీ 2022 సంవత్సరానికి గాను ఉత్తమ సర్పంచ్‌గా ఎంపిక చేసింది.నవంబర్ 13వ తేదిన న్యూఢిల్లీలో జరిగే ఆల్ ఇండియా బహుజన రైటర్స్ మూడవ కాన్ఫరెన్స్ సమావేశం సందర్భంగా అవార్డును అందజేయనున్నట్లు బహుజన సాహిత్య అకాడమీ జాతీయ అధ్యక్షుడు,అవార్డు ఎంపిక కమిటీ చైర్మన్ నల్ల రాధాకృష్ణ ఓ ప్రకటనలో తెలిపారు.ఈ మేరకు ఆయన ఉత్తమ సర్పంచ్‌గా ఎంపిక చేసిన ధ్రువపత్రాన్ని అందజేశారు.సాహిత్య అకాడమీ జనరల్ సెక్రటరీ సుబ్రహ్మనియన్ తదితరులు సునిగంటి సిద్దులుకు ధ్రువపత్రాన్ని అందజేసి అభి నందించారు.

### సేవకు తగిన గుర్తింపు

నర్కుడ సర్పంచ్‌గా సునిగంటి సిద్దులు చేసిన సేవలకు గుర్తింపు లభించిందని పలువురు పేర్కొన్నారు.మండలంలోని అతిపెద్ద గ్రామపంచాయతీలో ఒకటైన నర్కుడ గ్రామపంచాయతీ సర్పంచ్‌గా ఆయన చేసిన సేవలకు తగిన గుర్తింపు ఇవ్వడం బహుజన సాహిత్య అకాడమీ చేసిన ఒక మంచి పని అని గ్రామస్తులు పేర్కొన్నారు.గతంలో జరిగిన సాధారణ ఎన్నికల్లో సునిగంటి సిద్దులు భార్య విజయలక్ష్మి సర్పంచ్‌గా ఎన్నికై ఐదు సంవత్సరాలు గ్రామానికి సేవలు అందించారు.ఆ తర్వాత జరిగిన ఎన్నికల్లో తిరిగి సునిగంటి సిద్దులు సర్పంచ్‌గా భారీ మెజార్టీతో గెలిచి గ్రామ ప్రథమ పౌరుడుగా నిలిచారు.సేవ చేయడంలో తనకు తానే సాటి అని నిరూపించుకున్నారు.రాజకీయ పార్టీలకు అతీతంగా ప్రజలందరికీ ఎప్పుడు అందుబాటులో ఉండే వ్యక్తిగా ఆయన పేరు సంపాదించుకున్నారు.తెల్లవారుజామున లేచినప్పటి నుండి పారిశుధ్య పనులను గ్రామంలో రోడ్లకు ఇరువైపులా మొక్కలను నీరు పోయించే కార్యక్రమాలను చెత్తాచెదారాన్ని తొలగిస్తూ కార్మికులతో కలిసి వారిలో ఉత్సవాన్ని నింపుతూ అధికారుల మనలను పొందుతూ ఉంటారు.గ్రామంలో అందరివాడిగా పేరు తెచ్చుకోవడం సునిగంటి సిద్ధులకు మాత్రమే దక్కింది.

## టిఆర్ఎస్ కార్యకర్తకు అండగా ఎమ్మెల్యే మహేష్ రెడ్డి



చౌదరి భద్రయ్య ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకుంటున్న ఎమ్మెల్యే మహేష్ రెడ్డి దృశ్యం

**చౌడాపూర్ అక్టోబర్10,ప్రభాతవార్త :** మండల పరిధిలోని మందిపల్ గ్రామానికి చెందిన టిఆర్ఎస్ సీనియర్ నాయకుడు,చౌదరి భద్రయ్య పంతులు గత కొంత కాలంగా అనారోగ్యంతో ఉస్మానియా ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నాడు.విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే కొప్పుల మహేష్ రెడ్డి,ప్రతి కార్యకర్తకు అండగా నేనున్నానంటూ స్వయంగా ఉస్మానియా ఆసుపత్రికి చేరుకొని బాధితుడు భద్రయ్యను పరామర్శించారు.భద్రయ్య ఆరోగ్య పరిస్థితుల గురించి తెలుసుకొని,ఖర్చుల నిమిత్తం 5వేల రూపాయల ఆర్థిక సహాయం అందించి మెరుగైన వైద్యం అందించాలని వైద్యులను ఆదేశించారు.ఎమ్మెల్యేతో పాటు మందిపాల్ టిఆర్ఎస్ యువ నాయకుడు మఠం రాజశేఖర్,రైతు సమన్వయ సమితి అధ్యక్షుడు పీరం పల్లి రాజు ఉన్నారు.

## మున్సిపాలిటిలో సిసి రోడ్డు పనులు ప్రారంభం

**కొడంగల్ రూరల్,అక్టోబరు, 10 (ప్రభాతవార్త)ః** మున్సిపాలిటి పరిధిలోని 10వ వార్డులో మున్సిపల్ వైస్ చైర్మన్ ఉషారాణి, కౌన్సిలర్‌లు సరోజ, మధుసూదన్‌యాదవ్‌లు సీసీ రోడ్డు పనులను ప్రారంభించారు. ఎమ్మెల్యే నరేందర్‌రెడ్డి, మున్సిపల్ చైర్మన్ జగదీశ్వర్‌రెడ్డి కృషితో రూ.6.5 లక్షలు మంజూర్ కావడంతో సీసీ రోడ్డు పనులను చేపట్టినట్లు వారు తెలిపారు. కార్యక్రమంలో టీఆర్ఎస్ నాయకులు అరుణ్ కుమార్, అంజద్ తదితరులు పాల్గొన్నారు.



10వ వార్డులో సీసీ రోడ్డు పనులను ప్రారంభించిన దృశ్యం

## గోపాల్ యాదవ్ సొంత డబ్బులతో సిసి రోడ్డు నిర్మాణ పనులు



సిసి రోడ్డు పనులను పరిశీలిస్తున్న వైస్ చైర్మన్ బండి గోపాల్ యాదవ్

**శంషాబాద్ అక్టోబర్10,ప్రభాతవార్త :** శంషాబాద్ మున్సిపల్ పరిధిలోని 14వ.వార్డులో స్థానిక కౌన్సిలర్ మున్సిపల్ వైస్ చైర్మన్ బండి గోపాల్ యాదవ్ తన సొంత డబ్బులతో సిసి రోడ్డు ప్రహరీ గోడ నిర్మాణ పనులను ప్రారంభించారు.రాజు గృహకల్పలో సిసి రోడ్డు నిర్మాణం లేక స్థానిక ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు.ఇది గమనించిన మున్సిపల్ వైస్ చైర్మన్ బండి గోపాల్ యాదవ్ తన సొంత డబ్బులతో సిసి రోడ్డు నిర్మాణంతో పాటు నిర్మాంచాలని నిర్ణయించారు.రెండు లక్షల రూపాయలు వెచ్చించి చేపట్టిన ఈ పనులను సోమవారం ఆయన ప్రారంభించారు.

# ముదిరాజ్ గ్రామ కమిటీలు ఎన్నిక



బ్రహ్మణపల్లిలో సంఘం సభ్యులు

**దోమ.అక్టోబర్ 10 ప్రబాతవార్త.** మండలంలోని అన్ని గ్రామాల్లో ముదిరాజ్ గ్రామకమిటిలు ఎన్నిక చేయడం జరుగుతుందని దోమ మండల ముదిరాజ్ సంఘం అధ్యక్షులు కిష్టాపూర్ నర్సిములు తెలిపారు.సోమవారంనాడుమండల పరిధిలోని బ్రాహ్మణపల్లి గ్రామంలో గ్రామకమిటిని ఎన్నిక చేశారు.అద్యక్షులుగా బడెంపల్లి వినోద్,ఉపాధ్యక్షులుగా కేశవులు,సంజుకుమార్, ప్రదానకార్యదర్శిగా శ్రీశైలం,చందు,కార్యవర్గ సభ్యులుగా చెన్నయ్య, సత్తయ్య,నర్సిములు ఎన్నుకున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో గ్రామస్తులు పాల్గోన్నారు.